


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 21 మే 2024 | 12పేజీలు




## ఏసీబీ వలలో
# పంచాయతీరాజ్ సీనియర్ అసిస్టెంట్

- లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏసీబీ వలకు చిక్కారు పంచాయతీ రాజ్ శాఖ సీనియర్ అసిస్టెంట్ భాస్కరరావు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జోగిని పెల్లి భాస్కరరావు 7 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. జిల్లాలోని గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ వెంకటేష్ సుమారు నాలుగు లక్షలతో నిర్మించిన స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ బిల్లు చెల్లింపు కోసం కోసం గత నాలుగు నెలలుగా భాస్కర్ రావు తిప్పుతున్నారు. చీఫ్ ప్లానింగ్ అధికారికి బిల్లు పంపించడం కోసం 8000 లంచం డిమాండ్ చేయడంతో వెంకటేష్ ఏసీబీని సంప్రదించినట్లు (మిగతా 2లో)

# తూచేస్తున్నారా..
# దోచేస్తున్నారా..?





**సూర్య,రాయికల్**

- వినియోగదారులను నిలువునా దోపిడీ చేస్తున్న వ్యాపారులు
- వ్యాపార సంస్థలో ఏదికొన్నా తప్పుడు తూకమే
- కిలో, లీటర్, క్వింటాల్ అంటే ఎంత..?
- ఏది తూచిన మోసమే, వినియోగదారునికి శాపమే

2 లో



# అన్ని పార్టీల గురి
# అర్బన్ బ్యాంక్ ఎన్నికల పైనే..

- పార్టీ గుర్తులతో సంబంధం లేకున్నా పావులు కదుపుతున్న రాజకీయ పార్టీలు
- చైర్మన్ స్థానం కైవసం కోసం పార్టీల ప్రత్యేక వ్యూహాలు
- పోటీకి సిద్ధమవుతున్న ప్రధాన పార్టీల నాయకులు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పార్లమెంట్ ఎన్నికల వేడి ముగియకముందే సిరిసిల్ల పట్టణంలో అర్బన్ బ్యాంకు ఎన్నికల వేడి రాజుకుంది. పట్టణంలోని సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర సహకార శాఖ రిజిస్ట్రా ర్ నోటిఫికేషన్ జారీ చేయడంతో మరో ఎన్నికలకు పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. పేరుకు సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలే అయినా అన్ని రాజకీయ పార్టీలు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా జరిగే అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికల్లో ఓటర్లను మద్యం డబ్బుతో ప్రలోపెట్టేందుకు రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయి.

2 లో

## వరి ధాన్యం కొనుగోళ్లను
# వేగవంతం చేయండి..

- ఈ నెలాఖరు వరకు 100% పూర్తి కావాలి..
- రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి..
- తడిసిన ధాన్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి..
- కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్వి కర్ణన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2 లో



# సూర్య కథనానికి స్పందన

**సూర్య మల్యాల**

మల్యాల మండలం తక్కలపల్లి గ్రామంలో కబ్జా కోరల్లో తక్కళ్ళపల్లి లస్మ్మాకుంట అనే సూర్య దినపత్రికలో ప్రచురించగా ఈ వార్తపై స్పందించిన ఇరిగేషన్ డి.ఈ తిరుపతి సోమవారం లస్మ్మాకుంటను పరిశీలించారు.కుంటకు వెళ్లే నీటికీ అడ్డుగా మట్టి రోడ్డు పోసిన రైతుతో మట్టిని తొలగిచాలని తెలిపారు. మట్టిని తొలగిచాకున్న కుంట శికన్ని కబ్జాకు గురించేసిన (మిగతా 2లో)

సూర్య ఎఫెక్ట్



# తూచేస్తున్నారా.. దోచేస్తున్నారా..?

**సూర్య,రాయికల్**

కిలో అంటే..?850 నుంచి 950 గ్రాములు,లీటర్ అంటే..?800 నుంచి 900 మిల్లీలీటర్లు,మరి క్వింటాల్ అంటే..?95%-%96 కిలోలు.ఉప్పులు, పప్పులు,కాయగూరల నుంచి పాలు,నూనె వరకు ఏది కొన్నా మనకు వచ్చేది ఈ లెక్కనే! ఇంటి ముందు కిరాణా షాపు నుంచి పెద్ద పెద్ద సూపర్ మార్కెట్ల దాకా,సాధారణ త్రాసుల నుంచి ఎలక్ట్రానిక్ తూకం యంత్రాల దాకా దేనిపై తూచినా ఇంతే! కావాలంటే మీరే గమనించండి. ఇది కిలో అని చెప్పి అమ్మిన ప్రతి వస్తువు,కానీ అది తూచితే ఉండేది 950 గ్రాములు.తూకం పేరిట జరుగుతున్న దోపిడీ, వినియోగదారుడికి శాపంగా మారింది.ఇంత జరుగుతున్నా తూనికలు కొలతల శాఖ పట్టించుకోవడం లేదు. నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.కిరాణా దుకాణానికో, సూపర్ మార్కెట్‌కో వెళ్లారు.కిలో కందిపప్పు, అరకిలో చక్కెర కొనుక్కొచ్చారు.ఎలక్ట్రానిక్ కాంటాపై తూచి ఇవ్వడంతో అంతా బాగానే ఉందనుకున్నారు.కానీ ఆ కందిపప్పు ఉండేది కిలో కాదు.850 నుంచి 950 గ్రాములే! చక్కెర కూడా 400 నుంచి 450 గ్రాములే.ఇదే కాదు లీటర్ నూనెగానీ,పాలుగానీ తీసుకుంటే వస్తున్నది 850 నుంచి 950 మిల్లీలీటర్లే.ఇవేకాదు బియ్యం, ఉప్పులు,పప్పుల నుంచి బంగారం దాకా తూకంలో మోసం జరుగుతోంది.వ్యాపారులు సాధారణ త్రాసులతోపాటు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను ట్యాంపర్ చేసి వినియోగదారులను నిలువు దోపిడీ చేస్తున్నారు.ఒక్క తూకంలోనే కాదు గరిష్ట చిల్లర ధర (ఎమ్మార్పీ)లోనూ మోసం జరుగుతోంది.

### ఎలక్ట్రానిక్ కాంటాల ట్యాంపరింగ్..?

సాధారణ త్రాసులతో మోసం చేస్తారని,ఎలక్ట్రానిక్ కాంటాలతో మోసం ఉండదని జనంలో అభిప్రాయముంది.కానీ వ్యాపారులు ఎలక్ట్రానిక్ కాంటాలను ట్యాంపర్ చేసి దోపిడీకి పాల్పడుతున్నారు.అసలు సాధారణ త్రాసుల కన్నా వీటితో మరింత సులువుగా మోసం చేసేందుకు అవకాశం ఉండటమే దీనికి కారణం. ఎలక్ట్రానిక్ కాంటాలు ఖాళీగా ఉన్నప్పుడు డిస్‌ప్లేపై సున్నా (0) బరువును చూపిస్తుంది. తర్వాత సరుకులు,వస్తువులు పెట్టి బరువు లెక్కిస్తారు.అయితే ఎలక్ట్రానిక్ కాంటాలపై ఉండే ఆప్షన్లను మార్చడం ద్వారా తక్కువ సరుకులు పెట్టినా ఎక్కువ బరువు డిస్‌ప్లేపై కనిపించేలా చేస్తున్నారు.ఉదాహరణకు కాంటాపై 20 కిలోల సరుకు పెడితే 21.2 కిలోలు ఉన్నట్లుగా చూపుతుంది.అదే ఆప్షన్‌ను మార్చితే సక్రమంగా 20 కిలోల బరువు చూపుతుంది.

### ఏది కొన్నా తక్కువ తూకమే..

మార్కెట్‌లో కిలో పండ్లు,కూరగాయలు,మటన్, చికెన్,చేపలు వంటివి ఏవి కొన్నా 800%-%900 గ్రాములే ఉంటున్నాయి.కొందరు వినియోగదారులు అది గుర్తించి ఫిర్యాదులు కూడా చేస్తున్నారు.ఇక మార్కెట్‌లో వివిధ బ్రాండ్ల నూనె ప్యాకెట్లలో నిర్దేశించిన బరువు కంటే తక్కువగా నూనె ఉంటోంది.లీటర్ ప్యాకెట్లలో 50 నుంచి 100 గ్రాములు,ఐదు లీటర్ల బాటిళ్లలో 200 నుంచి 400 గ్రాముల వరకు తక్కువగా ఉంటున్నాయని వినియోగ దారులు ఆరోపిస్తున్నారు.రేషన్ దుకాణాల డీలర్ల చేతివాటమైతే మరీ ఎక్కువగా ఉంటోంది.

### మోసం జరుగుతోందిలా..

సాధారణంగా ఎలక్ట్రానిక్ కాంటాలను సమతలంలో ఏర్పాటు చేయాలి.సమతలంగా లేకున్నా,ఓ వైపు ఎత్తుగా,మరోవైపు పల్లంగా ఉన్నా,తప్పుడు తూకం చూపిస్తుంది.ఇది తెలియక కొందరు మోసం చేసే ఉద్దేశంతో,మరికొందరు వ్యాపారులు కాంటాలను తప్పుగా అమర్చుతున్నారు.ఎలక్ట్రానిక్ కాంటాలపై నేరుగా తూచలేని సరుకులు,వస్తువుల కోసం కాంటాపై ఏదైనా బుట్ట,పళ్లెం వంటిది పెట్టి దానిలో తూకం వేస్తారు.అలాంటప్పుడు కాంటాలో బరువును 'జీరో (0)'సెట్టింగ్‌కు మార్చుతారు.దీంతో ఆ బుట్ట, పళ్లెం బరువు కూడా కలిసిపోయి సున్నాగా చూపిస్తుంది.అయితే తర్వాత ఇతర వస్తువులను తూచేప్పుడు ఆ బుట్ట,పళ్లెం తీసేసినా తిరిగి బరువును 'జీరో (0)'సెట్టింగ్‌కు మార్చడం లేదు. ఎలక్ట్రానిక్ కాంటాల్లో బరువు తూచే విధానాన్ని సవరించేందుకు మోడ్ ఆప్షన్ ఉంటుంది.దీనిని వ్యాపారులు దుర్వినియోగం చేసి,తప్పుడు తూకానికి పాల్పడుతున్నారు.ఇక సాధారణ టేబుల్ త్రాసులో తూకం రాళ్లు (బాట్లు), సరుకులు పెట్టే ప్లేట్ల కింద ఉండే సెట్టింగ్‌ను అటూ ఇటూ జరపడం ద్వారా తక్కువ తూకం వచ్చేలా చేస్తున్నారు.ముఖ్యంగా కూరగాయల మార్కెట్ల వంటి చోట్ల అడుగున కట్ చేసిన తప్పుడు తూకం రాళ్లను వినియోగిస్తున్నారు.

### ఇంత మోసం జరుగుతున్న,తనిఖీ సిబ్బంది ఏరీ?

రాయికల్ మండల వ్యాప్తంగా వందల సంఖ్యలో వ్యాపార సంస్థలు ఉన్నాయి.దాడులు,తనిఖీలు చేసి అక్రమాలను నియంత్రించే అధికారమున్న తూనికలు,కొలతల శాఖ సిబ్బంది తూతూమంత్రపు తనిఖీలు,నామమాత్రపు జరిమానాలతో సరిపెడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. నిత్యం వినియోగదారులతో కిటకిటలాడే వ్యాపార సంస్థలు లాభార్జన ధ్యేయంగా కొలతల్లో,నాణ్యతలో సరైన ప్రమాణాలు పాటించకపోవడంతో వ్యాపార సంస్థల మోసాలు నిత్య కృత్యం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత తూనికల కొలతల శాఖ అధికారులు స్పందించి తనిఖీలు చేపడితే వ్యాపార సంస్థల అడ్డగోలు వ్యాపారం బయటపడనుందనీ వినియోగదారుల సంఘం నాయకులు పేర్కొంటున్నారు.

# అన్ని పార్టీల గురి అర్బన్ బ్యాంక్ ఎన్నికలపైనే...

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో ఆశావాహులు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు.



బ్యాంకు పాలకవర్గ సభ్యులుగా,అధ్యక్షులుగా పదవులు పొందిన వారికి పట్టణంలో ప్రత్యేక గుర్తింపు దక్కనుండడంతో చోటామోటా రాజకీయ నాయకులందరూ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుక ునేందుకు సిద్ధమవుతున్నారు. గత బ్యాంకు పాలకవర్గ ఎన్నికలు మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికలను తలపించేలా జరగగా, ఈసారి ఆ పోటీ మరింత తీవ్రం కానుంది. గత పాలక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ చక్రం తిప్పగా ఈసారి కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి కూడా అర్బన్ బ్యాంకు పాలకవర్గంలో ప్రత్యేక పాత్ర పోషించ ేందుకు సిద్ధమవుతున్నాయి. పార్టీలకు అతీతంగా జరిగే సహకార శాఖ ఎన్నికలే అయినప్పటికీ తాము బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకునేందుకు అన్ని పార్టీలు వ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. ఇప్పటికే భారతీయ జనతా పార్టీ అర్బన్ బ్యాంక్ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఎన్నికలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ద్వారా తమ పార్టీ బలపరిచిన డైరెక్టర్లను గెలిపించుకొని బ్యాంకు చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు బిజెపి వ్యూహాలు సిద్ధం చేస్తుంది.మరోవైపు స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ సైతం అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో తమ వారిని గెలిపించుకొని తన ప్రాభవాన్ని చాటెందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేపట్టడంతో రాష్ట్రంలో జరిగే అన్ని ఎన్నికల్లోను తమ గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ కృషి చేస్తోంది.ఈ కోవలోనే అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో సత్తా చాటి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో క్యాడర్ను బలోపేతం చేసేందుకు సిద్ధమవుతోంది.

**-జూన్ ఆరున పోలింగ్, అదేరోజు ఫలితాలు.**

సిరిసిల్ల అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికలు వచ్చే నెల 6న జరగనుండగా, అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వెలువడనుంది. ఈనెల 27 నుంచి 29 వరకు మూడు రోజులు నామినేషన్ల పర్వం కొనసాగుతుంది. 30న స్క్రూటీని,31న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. మొత్తం 6,177 మంది ఓటర్లు ఉన్న అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో 12 డైరెక్టర్ స్థానాలకు పోటీ జరగనుంది. ఎన్నికల్లో గెలుపు పొందిన 12 మంది డైరెక్టర్లు బ్యాంకు అధ్యక్షులు, ఉపాధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది.

**-సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రారంభం**

బ్యాంకు పాలకవర్గ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సభ్యులకు బ్యాంకు అధికారులు ఓటరు గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నారు. సభ్యత్వ నంబర్తో కూడిన వినైల్ గుర్తింపు కార్డులను ఇప్పటికే సిద్ధం చేశారు. సభ్యుల కార్డులను బ్యాంకులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లలో సిబ్బంది సభ్యులకు అందజేస్తున్నారు. బ్యాంకులో సభ్యత్వం ఉన్నవారు తమ గుర్తింపు కార్డులను వచ్చి తీసుకోవాల్సిందిగా సీఈవో పత్తిపాక శ్రీనివాస్ కోరారు.

# ఏసీబీ వలలో పంచాయతీరాజ్ సీనియర్ అసిస్టెంట్

*(మొదటి పేజి తరువాయి)*

డీఎస్పీ వీవీ రమణమూర్తి తెలిపారు.సోమవారం 7000 రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పంచాయతీరాజ్ సీనియర్ అసిస్టెంట్ భాస్కరరావును రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని, నిందితున్ని కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచనున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. అవినీతి అధికారులతో బాధింపబడ్డ బాధితులు ఏసీబీ అధికారులను సంప్రదించాలని డిఎస్పి రమణమూర్తి ఈ సందర్భంగా సూచించారు.

# వరి ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయండి..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి జిల్లాలోని అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో పాటు పలు శాఖల అధికారులతో వరిధాన్యం కొనుగోళ్లపై జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్ సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపెల్లి జిల్లాల వారీగా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై వివరాల అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు ఇంకా ఎంత ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రావాల్సి ఉంది.. ఎన్ని కేంద్రాల్లో కొనుగోళ్ళు పూర్తయ్యాయి. 100% ఎప్పటివరకు పూర్తి చేస్తారు.రైతులకు తొందరగా డబ్బులు అందుతున్నా యా. . ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..అని జిల్లాల వారీగా రివ్యూ చేశారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ వర్షం వల్ల మొలకెత్తిన, తడిసిన ధాన్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాంటి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. ఈ ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ కు ఉపయోగిం చేలా చూడాలని తెలిపారు. ఈ మేరకు రైస్ మిల్లర్లకు ఆదేశాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఎక్కడ రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 100% వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావాలని పేర్కొన్నారు. ఎప్పటి కప్పుడు ఆన్లైన్ చేస్తూ ధాన్యం అమ్మిన రైతులకు సత్వరమే డబ్బులు అందేలా చూడాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన కష్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ దాదాపు 100% పూర్తయ్యేలా అదనపు కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఎవరు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. ఏమైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్, పెద్దపెల్లి, జగిత్యాల, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, శ్యాంప్రసాద్ లాల్, రాంబాబు, ఖీమా నాయక్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రజినీకాంత్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డీఆర్డీఓ శ్రీధర్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందన

*(మొదటి పేజి తరువాయి)*

కబ్జా కోరల్లో తక్కలపల్లి లస్మకుంట సూర్య దినపత్రిక వార్తకు స్పందించిన ఇరిగేషన్ డి ఈ తిరుపతి వ్యక్తులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆయన వెంట ఇరిగేషన్ ఏ ఈ వెంకటేష్, ఇరిగేషన్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ మహేష్, సర్వే అధికారి తదితరులు వున్నారు.

## IIT JEE - 2024 B.Arch., B. Planning

# ఫలితాలలో "అల్ఫోర్స్" కు అద్భుత ర్యాంకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సోమవారం ప్రకటించబడిన IIT JEE 2024 బి. ఆర్క్, బి. ప్లానింగ్ ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు.వినాయక్ గుగులోత్ బి.ఆర్క్ లో 403 వ ర్యాంకు, బి.ప్లానింగ్లో 375 వ ర్యాంకు సాధించాడు. బి. ఆర్క్ లో కె.హర్షితరెడ్డి 535, వై.శివమణి 936, ఏ. మౌనిక 1239, టి. పూజిత 1359, ఐ. యోషిత 2096, సి. అర్పిత 2439, ఎస్. సాయిప్రసన్న 2511, అర్. మణిశ్రీ 3516 వ ర్యాంకు సాధించగా కె. శ్రేష్ట బి.ఆర్క్ లో 4292 ర్యాంకు, బి. ప్లానింగ్ లో 2498 వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్" విద్యాసంస్థలు చైర్మెన్ డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్షలలో మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుతంగా రాణిస్తున్నారు. పటిష్ట ప్రణాలికతో విద్యా భోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల, అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని అన్నారు. జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ చిన్నారులను, వారి తల్లిదండ్రులను మన. స్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.







# రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

-దళిత ద్రోహి మంత్రి శ్రీధర్ బాబు
-ఎన్నికల్లో తనకు సహకరించిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి రుణపడి ఉంటా
-బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**

అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా, పండించిన పంటకు పూర్తిస్థాయిలో గిట్టుబాటు ధర చెల్లించడంతోపాటు బోనస్ గా రూ.500 చెల్లించాలని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పార్లమెంట్ నియోజకవర్గ కో-కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూర్చి పెడతామని మాయమాటలు చెప్పి నమ్మించి మోసం చేసిందని, కనీసం రుణమాఫీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రైతులు



పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రతిపక్ష పార్టీలను విమర్శిస్తూ కాలయాపన చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు దళితులకు ద్రోహం చేశారని, ఇసి సామాజిక వర్గానికి చెందిన నాయకులకు ఎంపిగా పోటీ చేసే అవకాశం కల్పించకుండా, ఒక వ్యాపారవేత్త అయినటువంటి గడ్డం వంశీకృష్ణను పోటీలో నిలిపి, తన సామాజిక వర్గానికి న్యాయం చేసేందుకు ప్రయత్నం చేశాడని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, ఎన్నికల సమయంలో తనకు సహకరించిన కార్యకర్తలకు, నాయకులకు, పార్టీ అనుబంధ సంఘాలకు తాను రుణపడి ఉంటానని గోమాసే శ్రీనివాస్ తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో క్రియాశీలంగా పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను ప్రజా ప్రతినిధిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని వివరించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు బలుమూరి వనిత అమరేందర్ రావు, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసిపేట శివాజీ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య-అరుణకుమార్, బండారి కనకయ్య, కమలాకర్, నాగరాజు, రమేష్, నరేష్, శ్రావణ్ యాదవ్, కోమల స్వామి, గాండ్ల స్వరూప, మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ కుమార్, గోపగాని నవీన్ గౌడ్, గుండెబోయిన భూమయ్య, కోడూరు రమేష్, మామిడాల శ్రీనివాస్, బాణాల స్వామి, కొమ్ము గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాషాయమయమైన శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం

**సూర్య ,చిగురుమామిడి**



చిగురుమామిడి మండలములోని శ్రీ పంచముఖ పాంబండ ఆంజనేయస్వామి ఆలయం సోమవారం కాషాయమయమైంది.హనుమాన్ మాల స్వీకరించడానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం అంతా జై హనుమాన్ నినాదాలతో మారుమోగింది. హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ స్వయంభు పాంబడ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ పూజ గురు హుమేజ్ స్వామీజీ చేతుల మీదుగా సోమవారం సుమారు 500 మంది హనుమాన్ మాల దీక్ష చేపట్టారు. కోరిన కోరికలు తీర్చే పాంబడ పంచముఖ స్వామి వారిని దర్శించుకోవడం కోసం కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ ఆలయానికి వస్తుంటారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయనిర్మాణం యుద్ధ ప్రాతిపదికన సాగుతుందని, ఆలయ అభివృద్ధి నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆలయ ధర్మకర్తలు కోరుతున్నారు.

## భీరన్న కళ్యాణానికి బోనాలతో మహిళలు

**సూర్య, హుజురాబాద్**



యాదవ కులస్తుల ఆరాధ్య దైవం భీరన్న, కామరతిల కళ్యాణం ఉత్సవానికి సోమవారం మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలతో హాజరయ్యారు. ఈ సందర్భం గా భీరన్న కళ్యాణోత్సవాన్ని జరిపిస్తున్న పూజారులు గావు పట్టి దేవునికి నైవేద్యం పెట్టారు. డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా కోణాలను తీసుకొని మహిళలు భీరన్న కళ్యాణానికి హాజరయ్యారు. సాంప్రదాయబద్ధంగా కళ్యాణ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, కౌన్సిలర్ మక్కపల్లి కుమారస్వామి, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరేణి సమ్మయ్య, తొర్రి చిన్న సమ్మయ్య, భాష బోయిన సదానందం, ఓదెలు, గంద్రకోట రమేష్, గంద్రకోట సారయ్య, మక్కపల్లి రమేష్, భాషబోయిన రాజ కొమురయ్య, సింగరేణి రవి, తొర్రి అశోక్, జక్కుల రాజు, లెంకలపల్లి కుమార్, నవీన్, రవి, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ హైస్కూల్ లో 1997 - 98 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో జరిగింది. ఈ సందర్భంగా తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యు. రాజయ్య, పున్నం చందర్, ప్రతాపరెడ్డి పద్మ, శ్రీనివాస్, సుభాష్, ప్రతాపరాజు తదితరులు పాల్గొన్నారు.

## తోటమాలి కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ భూపాలపల్లి డివిజన్ లో పనిచేసే తోటమాలి కాంట్రాక్టు కార్మికులకు వెంటనే యాజమాన్యం జీతాలు చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. తోటమాలి కాంట్రాక్టు కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూపాలపల్లి డివిజన్ తోటమాలి కార్మికులకు ఏప్రిల్ నెల వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా ఉన్న సందర్భంగా భూపాలపల్లి జిఎంకి, ఫారెస్ట్ డీజీఎం కి యూనియన్ నుండి వినతి పత్రం అందజేయడం జరిగిందని, ప్రధానంగా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెల 7వ తేదీన వేతనాలు చెల్లించాలని, ఒకవేళ చెల్లించకపోతే నెక్స్ట్ మంత్ సంబంధిత కాంట్రాక్టర్ బిల్స్ నిలుపుదల చేయాలని సర్క్యులర్ జారీ చేయడం జరిగింది కానీ దానిని తుంగలో తొక్కే విధంగా నేటికీ 20వ తేదీ అయినప్పటికీ ఈ కార్మికులకు వేతనాలు చెల్లించబడలేదని, కాబట్టి ఇప్పటికైనా యాజమాన్యం ఈ విషయంలో చొరవ చేసి ఈ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మదనయ్య, మల్లేష్, సాగర్, సమ్మక్క, శ్యామల, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కమాన్ పూర్‌లో...శ్రీలక్ష్మి-శ్రీ భూలక్ష్మి బొడ్రాయి మొదటి వార్షికోత్సవం..!

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంగడి బజారులో మంగళవారం శ్రీలక్ష్మి, శ్రీ భూలక్ష్మి, గ్రామ శిల బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అభిషేక పూజా కార్యక్రమం ఉదయం 8.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో అభిషేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదం తీసుకోగలరని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

## సీతంపేటలో విద్యుత్ షాక్ తో గేదె మృత్యువాత

**సూర్య ముత్తారం**



సీతంపేటలో విద్యుత్ షాక్ తో గేదె మృత్యువాత. ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన మోతె జక్కయ్య కు చెందిన గేదె విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గేదె మేతకు వెళ్ళి మేస్తుండగా ఒక్కసారిగా 11కేవి తీగ గేదకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు నలభై వెల రూపాయల వరకు ఉంటుందని మోతె జక్కయ్య తెలిపాడు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం ఇప్పించాలని బాధితుడు కోరారు.

## అడ్రియాల గనిని సందర్శించిన సేఫ్టీ జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.గురవయ్య సోమవారం ఏ.ఎల్.పీ గనిని సందర్శించారు. ముందుగా వారు ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్జీ రీజియన్ సేఫ్టీ జి.ఎం కె.హెచ్.ఎన్.గుప్తా లతో పాటు సంబంధిత అధికారులతో జరిగిన సమావేశం లో లాంగ్ వాల్, బోల్టర్ మైనింగ్ పని తీరుపై చర్చించారు. అనంతరం 3 సిమ్ పంచ్ ఎంట్రీ పనులను పరిశీలించి భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుక్షణం, భద్రతతో విధులు నిర్వహించాలని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను చేపట్టి తగు చర్యలను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, ఎస్ఓటూ జీఎం బి.సత్యనారాయణ, ఏరియా భద్రత అధికారి సి.హెచ్. వెంకట రమణ, ఓ.సి-2 ప్రాజెక్ట్ అధికారి కె.రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి. రఘురాం,ఎస్ ఓ ఎం కె. జనార్ధన్ లతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ వాయు రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జూలై 3 నుంచి జూలై 12 వరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు (సంగీతకారుడు) రిక్రూట్‌మెంట్ ర్యాలీ 3 ఎ.ఎస్.సి ఎయిర్ ఫోర్స్ సంస్థ కాన్పూర్, 7 ఎ.ఎస్.సి, 1 కబ్బన్ రోడ్, బెంగళూరు (కర్ణాటక) లలో పాల్గొనడానికి ఆసక్తి గలవారు దరఖాస్తులు చేసుకోవాలని ఉపాధి అధికారి వై.తిరుపతిరావు తెలిపారు. పెళ్లి కాని భారతీయ పురుషులు %ఆ% ఆడవారి కోసం అగ్నివీర్వాయుడు (సంగీతకారుడు) కోసం రిజిస్ట్రేషన్ ఆధారిత రిక్రూట్‌మెంట్ ర్యాలీని నిర్వహిస్తోందన్నారు. దీనికి సంబంధించి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 3 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్, కాన్పూర్, 7 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్,బెంగుళూరులో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ద్వారా అగ్నివీర్ వాయు (మ్యూజిషియన్) ఇంటెక్ 01/2025 రిక్రూట్‌మెంట్ కోసం జాబ్ నోటిఫికేషన్ జారీ చేయబడిందని అన్నారు.అగ్నిపథ్ పథకం ప్రవేశంతో, క్లరికల్/టెక్నికల్ కేడర్‌లో ఉద్యోగ అవకాశం ఇప్పుడు 4 సంవత్సరాల సర్వీసుకు పరిమితం చేయబడుతుందని, అభ్యర్థులలో 25 శాతం మందికి శాశ్వత ప్రవేశం కల్పించబడు తుందని అన్నారు.అభ్యర్థి అవివాహితులై, 02 జనవరి 2004 నుంచి 02 జూలై 2007 (రెండు తేదీలు కలుపుకొని) మధ్య జన్మించి ఉండాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల/బోర్డు నుండి కనీస పాస్ మార్కులతో మెట్రిక్యులేషన్/ 10వ తరగతి ఉత్తీర్ణత లేదా సమాన విద్య కలిగి ఉండాలని, అభ్యర్థులు టెంపో, పిచ్, ఒక పూర్తి పాట పాడడంలో ఖచ్చితత్వంతో సంగీతంలో ప్రావీణ్యం కలిగి ఉండాలని, వారు ఒక ప్రిపరేటరీ ట్యూన్, ఏదైనా సంజ్ఞామానాలను అంటే స్టాఫ్ నొటేషన్/టాబ్లేచర్/టానిక్ సోల్ఫా/ హిందుస్తానీ, కర్నాటిక్ మ్యూజిక్ మొదలైనవాటిని ప్రదర్శించగలగాలని తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు 22 మే , 2024 ఉదయం 11 గంటలకు నుండి 05 జూన్ రాత్రి 11 గంటల వరకు వెబ్ పోర్టల్ %https://agnipathvayu.cdac.in%లో రిక్రూట్‌మెంట్ ర్యాలీలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిక్రూమెంట్ ర్యాలీకి సంబంధించి పూర్తి వివరాల కోసం %https:// agnipath-vayu.cdac.in% వెబ్ సైట్ ను సందర్శించాలని పేర్కొన్నారు.

## సారు జరా మంచి నీరు అందించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సారు జరా మంచి నీరు అందించాలని ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీ కాలనీ లో నివాసం ఉంటున్న కార్మిక కుటుంబాలు కోరుతున్నారు. చాలా రోజులుగా సింగరేణి యాజమాన్యం పంపుల ద్వారా కార్మిక కుటుంబాలకు అందిస్తున్న మంచి నీరు కెమికల్ తో కలుషితమై కార్మికులు మరియు కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలై అవస్థలకు గురవుతున్నారు. సాధారనంగా మనుషులకు వచ్చే జబ్బులు 80 శాతం త్రాగునీరు ద్వారానే వస్తాయి. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా? ఉత్పత్తి -ఉత్పాదకత సాధిస్తూ సంస్థకు లాభాలు,అవార్డులు తెస్తున్న ఉద్యోగులను నిర్లక్ష్యం చేయడం మంచిదా, ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో బోర్లు వేసి శుద్ధమైన నీరు అందించాలని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు ని సిఐటియు యూనియన్ ఆర్జీ-3 దొమ్మటి కొమురయ్య కోరారు. లేని పక్షంలో కార్మిక కుటుంబాలతో జిఎం కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.



ప్రతి దినపత్రిక సూర్య www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 21 మే 2024




# విఆర్ఏల సర్దుబాటు కోసం తెచ్చిన జిఓ సవరణ చేయాలి

### – పూర్వ విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీకి వినతి

**సూర్య జగిత్యాల**

గత ప్రభుత్వం విఆర్ఏ ల సర్దుబాటు కోసం ఇచ్చిన జి ఓ 81,85,98 ద్వారా 55 సంవత్సరాల వయస్సు పై బడి 61 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న 2500 మంది పూర్వ విఆర్ఏ లకు అన్యాయం జరిగిందిని,దీన్ని సవరణ చేసి మ సమస్యలు పరిష్కరించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కోరారు. ఈమేరకు సోమవారం పూర్వ విఆర్ ఏ లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఇందిరా భవన్ లో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఒక్క నెల జీతం తీసుకోకుండానే, ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 500 మంది రిటర్మెంట్ అయి రోడ్డున పడ్డారని ,మరి కొద్ది రోజుల్లో ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా వందల మంది రిటర్మెంట్ అయ్యేందుకు సిద్ధంగా



ఉన్నారని వాపోయారు. ఎక్కువ మంది అందరూ దళితులే ఉన్నారని అందులో, 55 %శీ% 61 పూర్వ విఆర్ ఏ ల్లో చాలా మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న మెడికల్ ఇన్వాలిడేషన్ పెట్టుకొనే అవకాశం లేక ఇతర ఆర్థిక వనరులు లేక ఆర్థిక ఇబ్బందుల్లో తిన్నాడనికి తిండి లేకుండా రోడ్డున పడ్డామని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల జరిగిన అన్యాయన్నీ నేటి ప్రజా ప్రభుత్వం లో ఇట్టి సమస్య పై మరో సారి ఆలోచన చేసి జిఓ 81 ను సవరణ చేసి కొత్త జిఓ తెచ్చి 55 ఏళ్ల వయస్సు పై బడి 61 ఏళ్ల వయస్సు లోపు ఉన్న వారి స్థానంలో వారసులకు వారి స్థానంలో ఉద్యోగం వచ్చే విధంగా అవకాశం కల్పించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ 55 నుండి 61 వయస్సు గల పూర్వ విఆర్ ఏ లకు అన్యాయం జరిగిందన్నారు. ప్రమోషన్ పొంది ఒక్క నెల జీతం తీసుకోకుండా ,వి ఆర్ ఎస్ గా 30 ఏళ్ళు పని చేసిన అనుభవం ఉన్న ప్రమోషన్ పొందరనే కారణంతో ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా రిటర్మెంట్ అవడం చాల బాధాకరమని పేర్కొన్నారు. పూర్వ విఆర్ ఏ ల సమస్య లను పరిష్కరించడానికి ప్రభుత్వం ఐఏఎస్ ల తో కూడిన కమిటీ నియమించిందని ఆ కమిటీ నిర్ణయం ప్రకారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరో సారి ఇట్టి సమస్య ను సీఎం దృష్టికి తీసుకవెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## కార్యకర్తలకు అండగా బి అర్ ఎస్ పార్టీ

### – ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 32వ వార్డు భీష్మ నగర్ కి చెందిన మత్స్య కార్మికుడు,బి అర్ ఎస్ కార్యకర్త కొండ్ర విద్యాసాగర్ గత వర్షాకాలంలో చేపల వేట కు వెళ్లి వరదలో చిక్కుకొని మరణించగా బి అర్ ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల విలువగల చెక్కును సోమవారం మోతే రోడ్డు లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో వారి భార్య కొండ్ర జమున, కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం కలిగిన బిఆర్ ఎస్ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కార్యకర్తలకు అండగా నిలుస్తున్న పార్టీ బిఆరెస్ పార్టీ అని,రాష్ట్రం లో 60 లక్షల పైచిలుకు మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని, జగిత్యాల నియోజకవర్గ లో 50 వేల మంది పైగా సభ్యత్వం తీసుకున్నారు అని అన్నారు. బలమైన కార్యకర్తలు గల పార్టీ బిఆరెస్ పార్టీ అని అన్నారు. బి అర్ ఎస్ పార్టీ ప్రమాద భీమా సభ్యత్వము ఉండడం వల్ల వారి కుటుంబా నికి 2 లక్షలు అందజేయటం జరిగింది అని కుటుంబానికి కొంత ఆర్థికంగా భరోసా గా ఉంటుంది అని అన్నారు. ఇప్పటి వరకు 25 మందికి పైగా ఇన్స్యూరెన్స్ చెక్కులు అందజేయటం జరిగింది అని అన్నారు. మత్స్య కార్మికు ల వృత్తి చాలా సాహసోపేతం తో కూడుకున్నది అని అన్నారు. మత్స్య కార్మికు ల సంక్షేమం కోసం కెసిఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని అన్నారు. మిషన్ కాకతీయ,ఉచిత చేప పిల్లల పంపిణీ,లైవ్ జాకెట్లు, వ్యాన్ లు, మోపెడ్లు ఇవ్వడం జరిగింది అని,చెరువుల కు హద్దులు సైతం గుర్తించ డం జరిగింది అని అన్నారు.కుల వృత్తులు,సం ఘాల అభివృద్ధి కి నిదులు కేటాయింపు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షుల కు కొండ్రా జమున విద్యాసాగర్ కుటుంబ పక్షాన ధన్యావాదాలు అని అన్నారు.

## ఈనెల 24న పాలిసెట్ ప్రవేశ పరీక్ష

**సూర్య జగిత్యాల**

రాష్ట్రవ్యాప్తంగా డిప్లమా కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే పాలీసెట్-2024 ఎంట్రన్స్ పరీక్షను ఈనెల 24న నిర్వహిస్తున్నట్లు జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్స్, పాలీసెట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అరిగెల అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష సెంటర్లను ఏర్పాటుచేసినట్లు అందులో సుమారుగా 2000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన వివరించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సమయానికంటే గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఓఎంఆర్ విధానంలో జరిగే ఈ పరీక్షకు బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ మాత్రమే వాడాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదన్నారు.

## వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయాలి

### – ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



ఐకెపి సెంటర్లకు ధాన్యం తరలిం చిన రైతుల ధాన్యాన్ని వేగవంతం గా కొనుగోలు జరపాల ని కరీంన గర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల అర్బన్ మండ లం తిప్పన్నపేట్ గ్రామం లోని ఐకేపీ సెంటర్ సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కొనుగోలు వేగవంతం చేసి ఈ నెల 23 తేది లోపు ఐకేపీ సెంటర్లలో వడ్లు లేకుండా ప్రభుత్వం కొనుగోలు పూర్తి చెయ్యాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ వెంట నాయకులు, రైతులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## నరసింహ కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య -కోరుట్ల**



ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న కోరుట్ల పట్టణానికి చెందిన స్వర్ణకార యువకుడు ఇందూరి నరసింహ (25) కుటుంబాన్ని తెలంగాణా రైతు సంక్షేమ సమితి నాయకులు పరామర్శించారు.తెలంగాణ రైతు సంక్షేమ సమితి నాయకుల ద్వారా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్ ఆ కుటుంబానికి 10,000/- పదివేయిల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించడం జరిగింది.జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితంలో కష్టాలు అనేకం ఎదురవుతాయి,కఠినమైన పరిస్థితులు ఎదురుపడతాయి, అలాంటప్పుడే కాస్త సహనంతో సంయమనంతో ధైర్యంగా ఎదుర్కోవాలని, ఎవరు కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దని తెలుపుతూ ఆ కుటుంబ సభ్యుల్లో ధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా రైతు సంక్షేమ సమితి ట్రెజరర్ శ్రీగద్దె సూర్య కిరణ్ (న్యాయవాది), రాష్ట్ర నాయకులు చిలివేరి రవికుమార్,అజయ్, వనపర్తి క్రాంతికుమార్ (న్యాయవాది), మ్యడారపు నరేష్, శ్రీపాద సతీష్, సుఖీభవ అర్గనైజేషన్ అధ్యక్షులు బొక్కేనపెల్లి నాగరాజ్, నాయకులు, శ్రీగద్దె శేఖర్, ప్రముఖ న్యాయవాదులు వనతడుపుల అరుణ్ కుమార్ చారి, శివ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2003 -2006 బిఏ గ్రూపుకు చెందిన పూర్వ విద్యార్థులంతా కలిసి సోమవారం తాము చదువుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధనలు నేర్పిన అధ్యాపకులు వెంకన్న, తిరుపతి,ప్రస్తుత ప్రిన్సిపల్ వాసవిలను ఘనంగా సన్మానించారు.రాజేందర్ రెడ్డి అనే పూర్వ విద్యార్థి ఇంగ్లీషులో పి హెచ్ డిసాధించగా ఆయనను అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.అనంతరం పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న సమయంలో చేసిన అల్లర్లుగుర్తు చేసుకుంటూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**సూర్య ధర్మపురి**



ధర్మపురి పట్టణం ఎస్సీ కాలనీ లోని నిరుపేద కుటుంబా నికి చెంది న పులి సృజన్ కాలుకి గాయమై జగిత్యాలలో ని ఓ ప్రైవేట్ హాస్పిటల్ శస్త్ర చికిత్స జరుగగా వారి ఆర్థిక పరిస్థితి గురించి మండల నాయకులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఆయన సోమవారం 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని మండల నాయకుల ద్వారా సృజన్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యక`ర్తలు తదితరులు పాల్గొన్నారు

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి రవీందర్ రెడ్డి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అదికారులకు సోమవారం తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి అని బిజెపి మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యం లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వరి కోతలు కోసి చాలా రోజులు అవుతున్న ఇప్పటి వరకు వరి ధాన్యాన్ని పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం కోనుగోలు చేయలేదు అని అన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చింది కానీ మాట తప్పింది అని అన్నారు. క్వింటాల్ కు ఐదు వందల బోనష్ ఇస్తా అని ఇవ్వలేదు రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని చేయలేదు. రైతు భరోసా పేరుతో రైతులకు ఎకరణ పదిహేను వేలు ఇస్తాము అని ఇవ్వలేదు అని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ను అమలు చేయకుండా రైతులను మోసం చేశారు అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని చెప్పారు. వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాజేశం, నరసింహ రెడ్డి, తిరుపతి రెడ్డి,రాజు, అరుణ్ కుమార్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన దాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

### – కలెక్టర్ షేఖ్ యాస్మిన్ భాషా

**సూర్య జగిత్యాల**

రైతుల నుండి కొనుగోలు చేసిన వరి పంటను వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం జగిత్యాల గ్రామీణ మండలం చల్గల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా తేమ శాతం పరిశీలించి వెంటనే తూకం వేసి వరి పంటను సంచుల్లో వేసి వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. ఏదైనా సమస్య ఉత్పన్నం అయినపుడు వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన వరి పంటను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అనంతరం రైతులతో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.



సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
మంగళవారం 21 మే 2024


# కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలను అభినందించిన అదనపు కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలలో పరిజ్ఞానాన్ని అందించి పంట ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అదనపు కలెక్టర్ జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. భారతదేశంలో కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లాలో స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం సోమవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ కు స్వర్ణోత్సవ వేడుకలకు సంబంధించిన టార్చ్ ను అందించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో డాక్టర్ మోహన్ సింగ్ మెహత కమిటీ సిఫారసు మేరకు మొట్ట మొదటగా కృషి విజ్ఞాన కేంద్రంను



పాండిచ్చేరి 1974 మర్చి 21న స్థాపించారని, అప్పటి నుండి ఇప్పటి వరకు మన దేశంలో 731 కృషి విజ్ఞాన కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రాలు ముఖ్యంగా రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలలో పరిజ్ఞానాన్ని అందించి పంట ఉత్పత్తి సామర్థ్యని పెంపొందించడమే కాకుండా జిల్లాలోని రైతుల యొక్క సాంఘిక, ఆర్థికఅభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. రైతులకు నూతన వంగడాలను పండించి అందించడమే కాకుండా క్షేత్ర పరిశీలనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, పత్రిక మాధ్యమాల ద్వారా సలహాలు, సూచనలు అందించడం ద్వారా రైతులకు సేవ చేయడం జరుగుతుందని, నూతన వ్యవసాయ పద్ధతులను రైతులకు నేర్పుతారని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న ఈ స్వర్ణోత్సవాల సందర్భంగా శాస్త్రవేత్తల బృందాన్ని అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం ఖిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. శ్రీనివాస్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం డాక్టర్ వై వెంకన్న, బి భాస్కర రావు , డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ కిరణ్ పెల్లి, బి.నవ్య, డాక్టర్ అర్చన, తదితరులు పాల్గొన్నారు.

## మే 21న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మే 21న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించ నున్నట్లు జెడ్పీ సి.ఈ.ఓ. కె.నరేందర్ సోమవారం తెలిపారు.మే 21న ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 1వ, 2వ, 4వ, 7వ స్థాయి కమిటీ సమావేశం జెడ్పీ చైర్మన్ పుట్టా మధూకర్ అధ్యక్షతన,అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 3వ, 5వ, 6వ స్థాయి కమిటీ సమావేశం సంబంధిత స్థాయి సంఘం అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించనున్నట్లు, ఈ సమావేశాలకు సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జెడ్పీ సిఈఓ కోరారు.

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం కోసం దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కొరకు ఆసక్తి గల బాల, బాలికలు తమ దరఖాస్తులను జూలై 31 లోగా సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు.మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తరపున ఇవ్వనున్న ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార జాతీయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2024-25 సంవత్సరానికి సంబంధించి అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు జూలై 31 లోగా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.18 సంవత్సరాల లోపు బాల, బాలికలు ఆవిష్కరణ, సృజనాత్మక, సామాజిక సేవ పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతి సైన్స్ టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి, అర్హత గలవారు జూలై 31 లోపు ఆన్ లైన్ %http://awards.gov.in% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కొరకు 9032427241 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

## బీరప్ప స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని కనగర్తి గ్రా మంలో శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో స్థానిక శాసనస భ్యులు చింతకుంట విజయ రామా రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ స్వామివారి అనుగ్ర హంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పంటలు బాగా పండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

2024-25 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు జూన్ 6 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.మూడవ తరగతిలో లంబాడ బాలికలకు ఒకటి, బాలురకు ఒకటి, ఎరుకుల బాలురకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు.ఐదవ తరగతిలో గోండు బాలురకు ఒకటి, 8వ తరగతి లో లంబాడ బాలికలకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 6లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి జూన్ 12న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652118867 నందు సంప్రదించాలని కలెక్టర్ ముజామిల్ ఖాన్ తెలిపారు.

## ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ దాకా కొట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని చెప్పిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల గురించి ఆలోచించి ఉద్యమకారుల అందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు నూనె రాజేశం , దొబ్బేటి చంద్రకళ , లలిత ఠాగూర్ , మూల మల్లేశం , కాసర్ల సాగర్ రెడ్డి , ఇటవేణి కొమురయ్య, కలువల తిరుపతి , కందుల సదాశి , గెల్లు శ్రీనివాస్ , చింతల తిరుపతి , కందుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఒడ్నాల శ్రీనివాస్‌కు సంఘం నాయకుల పరామర్శ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పద్మశాలి సేవా సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి ఓడ్నాల శ్రీనివాస్ ను సోమవారం పద్మశాలి సంఘం పెద్దపెల్లి జిల్లా అడాప్ కమిటీ సభ్యులు పరమర్శించారు. శ్రీనివాస్ కు ఇటీవల గుండెకు సంబంధించిన సర్జరీ కావడంతో సోమవారం పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం అడక్ కమిటీ సభ్యులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ ను పరామర్శించిన వారిలో చైర్మన్ వలస నీలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, రాష్ట్ర చేనేత వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కోమటిపల్లి సదానందం, కాల్వ శ్రీరాంపూర్ మండల శాఖ అధ్యక్షుడు సబ్బని రాజమల్లు, ప్రధాన కార్యదర్శి బైరి రాజ వీరు, కమిటీ సభ్యులు డి వి ఎస్ మూర్తి, పెగడ చందు, పర్శ రమేష్, ఆడెపు శ్రీనివాస్, సబ్బని శంకరయ్య లతోపాటు పలువురు ఉన్నారు.

## ఎంపిఓ పై జిల్లా కలెక్టర్, డీపిఓకు పిర్యాదు

**- బొల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్**

**సూర్య ముత్తారం**

ముత్తారం మండల ఎంపీఓ పై జిల్లా కలెక్టర్, డీపీఓ కు ఫిర్యాదు చేసిన బొల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్. పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం ఎంపిఓ వేణుమాధవ్ మండలంలోని పద్నాలుగు గ్రామ పంచాయతీలలో గ్రామానికో చట్టాన్ని అమలుపరుస్తూ, కాసులు ఇచ్చిన వారికి అనుకూలంగా, ఇవ్వని వారికి ప్రతికూలంగా వ్యవహరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎంపిఓ వేణుమాదవ్ ను బదిలీ చేసి మండలంలోని పద్నాలుగు గ్రామ పంచాయతీల రికార్డులను ప్రత్యేక అధికారిచే విచారణ జరిపించాలని ఫిర్యాదులో కోరారు.

## జాయింట్ కలెక్టర్‌కు వినతి....

**సూర్య పెద్దపల్లి రూరల్**



కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యం ను కొనుగోలు వేగవంతం చేయాలని పెద్దపల్లి మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కు వినతి పత్రం అందజేశారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ, పొలాలు కోసి వరి ధాన్యం ఐకేపీ సెంటర్ లకు తరిలించి నెలలు గడుస్తున్నా ఇంతవరకు పూర్తిగా వరి ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేయలేదని, అకాల వర్షాల కారణంగా వరి ధాన్యం తడిసి రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అలాగే కొన్ని ఐకెపి సెంటర్లలో బీపీటీ సన్న రకం ధాన్యమును కూడా కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ , పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గాండ్ల రాజేశం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, వేల్పుల రమేష్ తదితరులు ఉన్నారు.

## నేటి నుండి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి జయంతి ఉత్సవాలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని దేవునిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జయంతి ఉత్సవాలు నేటి నుండి 23 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు కొండపాక శ్రీకాంతాచార్యులు తెలిపారు. 21న సేవా కాలం ఆరాధన, విశ్వక్సేన పూజ , పుణ్య వాచనం, రక్షాబంధనం, అంకురార్పణ, తీర్థ గోష్ట, సాయంత్రం విష్ణు సహస్ర నామార్చన, 22న స్వామివారికి విశేష పుష్పార్చన , అమ్మవారికి కుంకుమార్చన, 23న స్వామివారికి నవ కలశ స్నాపనం, తిరుమంజసం, పంచామృత అభిషేకం, వస్త్ర సమర్పణం, యాదాద్రి నుండి వచ్చిన చందనంతో చందనోత్సవం, మహా నివేదన, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# రైతులను ఆదుకోవాలి

- రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ డిమాండ్..



**సూర్య చిగురుమామిడి**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, రైతుల గోసను చూసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ బిజెపి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం చిగురుమామిడి మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు తోడు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి మా ప్రాంతంలోని రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారడంతో బీజేపీ జిల్లా నాయకత్వం పిలుపు మేరకు రైతుల ఇబ్బందులను తెలుసుకోవడానికి, రెండు రోజులుగా వడ్ల కల్లాల సందర్శనకు వెళ్లి రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసామని వడ్ల కొనుగోలు ప్రక్రియ ఆలస్యం చేస్తుండటంతో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిద్రాహారాలు మాని పడిగాపులు కాస్తున్నారు. దీనికితోడు అకాల వర్షాల నుంచి కాపాడేం దుకు సరిపడ టార్పలిన్ కవర్లు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆదేశాలకు అనుగుణంగా జరుగుతున్న దాఖలలే లేకపోవడం విచారకరం అని అన్నారు. తాలు, తరుగు, తేమ పేరుతో క్వింటాలుకు 5 నుండి 10 కిలోలు కోత పెడుతూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు. ఇచ్చిన హామి ప్రకారం కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా క్వింటాలుకు రూ.200 నుండి రూ.500 ల వరకు రైతులు నష్టపోతున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను గమనిస్తే, సీఎం ఆదేశాలు ప్రకటనలకే పరిమితమయ్యాయని అన్నారు. యాసంగిలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు 10,000 నష్టపరిహారం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికి నేటికీ ఆ పరిహారం అందలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోగా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కంది శంకర్, బీజేవైఎం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జేరిపోతుల శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్,బీజేపీ నాయకులు జంగా శ్రీనివాస్ రెడ్డి,గాంద్రోత్ రామన్న, గంధే చిరంజీవి,నిమ్మ రమాకాంత్,ఆరేళ్ల శ్రీనివాస్,శ్యామకూర చేంద్ర శేఖర్,నరేందర్ రెడ్డి,అనిల్,సాయి పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరుచే ముదుఘంటికలు పుస్తకావిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




తెలుగు విశ్వ విద్యాలయం కీర్తి పురస్కా ర గ్రహీత డాక్టర్ ముదుగంటి సుధాకర్ రెడ్డి రచించిన ముదు ఘంటికలు కవితా సంపుటిని ఆవిష్కరిస్తు పలు అవార్డులు పొందడమె కాకుండ కవితలు, రచనలు చేయడం హర్షింపదగినదని కలెక్టరు అన్నారు. సోమవారం నాడు కలెక్టరేట్ కార్యాలయంలో తెలుగు భాషలో రచించిన ముదు ఘంటికలు కవితా సంపుటి ఆవిష్కరణ సంధర్భంగా ఆమె మాట్లాడుతు మాతృ భాషను గౌరవించడం, అభిమానించడం, మాతృ భాషలోనే మాట్లాడటం ప్రతి భాషాభిమాని తెలుసుకోవలసిన విశయం ఎంతైనా ఉందని, దేశ భాషలందు తెలుగు భాష లెస్స అని ఆమె అంటు తెలుగు రాష్ట్రం లోనె నేను విధులు నిర్వహించడం నాకెంతొ గర్వంగా ఉందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమెల సత్పతి అన్నారు. అనంతరం డాక్టర్ ముదు గంటి జిల్లా కలెక్టరుని సన్మానించడం జరిగింది.

## హుజురాబాద్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కరీంనగర్ రోడ్ లోని శాంతా కాలేజ్ పక్కన అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని సోమవారం డిస్ట్రిక్ట్ ట్రాన్స్ ఫోర్స్(డిటిఎఫ్) సూచనల మేరకు కూల్చివేసినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ సల్వాది సమ్మయ్య తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని కరీంనగర్ రోడ్డు శాంత కాలేజీ ప్రక్కన సర్వే నెం. 24/ఏ లో అనుమతులు పొందకుండా అక్రమంగా, అనధికారకముగా నిర్మించిన రెండు షెడ్డులను తొలగించమని పలుమార్లు నోటీసు ఇచ్చినను తొలగించకపోవడంతో సోమవారం పోలీసుల బందోబస్తు మధ్య కూల్చి వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమ%శీ%లో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిని అశ్విని గాంధీ, సిబ్బంది పాల్గొన్నారు.

## టెట్ సెంటర్ల కేటాయింపులతో అభ్యర్థుల తిప్పలు

**సూర్య, హుజురాబాద్**

ప్రమోషన్ల కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులు, డీఎస్సీ అర్హత కోసం నిరుద్యోగులు రాస్తున్న టెట్ పరీక్ష కేంద్రాల కేటాయింపులో జరిగిన తీరుతో అభ్యర్థులు తిప్పలు పడుతున్నారు. ఈనెల 20 నుండి ప్రారంభమైన టెట్ ఆన్ లైన్ పరీక్షలు రాయడానికి అభ్యర్థులు నానావస్థలు పడుతున్నారు. టెట్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న సందర్భంలో ఇచ్చిన వివరాల ప్రకారం కాకుండా వారికి ఇష్టం వచ్చిన చోట సెంటర్ కేటాయించడంతో పరీక్ష రాయడానికి ఒకరోజు ముందే వెళ్లాల్సిన అవసరం వస్తుంది. హుజురాబాద్ ప్రాంతానికి చెందిన పలువురు అభ్యర్థులకు హైదరాబాద్ లోని దిండిగల్, భద్రాచలం, బోడుప్పల్ ఇబ్రహీంపట్నం, నిజామాబాద్, ఖమ్మం తదితర ప్రాంతాల్లో సెంటర్లు కేటాయించారు. దీంతో అభ్యర్థులు పరీక్ష రాయడానికి తీవ్ర వ్యయ ప్రయాసలు అవుతున్నాయని అంటున్నారు. టెట్ పరీక్ష ఫీజు గతంలో 200 ఉంటే ఇప్పుడు 1000 రూపాయలు తీసుకున్న ప్రభుత్వం సెంటర్ల కేటాయింపులో తీరు వల్ల అభ్యర్థులకు మరింత ఖర్చులు పెరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జేఎన్టీయూ లో ప్రారంభమైన టెట్ పరీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్ష సోమవారం ప్రారంభమైంది. రెండు సెషన్ లో 200 మంది విద్యార్థులకు గాను 155 మంది హాజరైనారు. ఉదయం 100 మందికి 84 మంది, సాయంత్రం 100 మందికి 71 మంది పరీక్ష రాశారు. 45 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండ్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఉదయం పూట ఒక అభ్యర్థి ఆలస్యంగా రావడంలో పరీక్ష రాయడానికి అనుమతి ఇవ్వలేదు. పరీక్ష జరుగుతున్న తీరును జిల్లా విద్యాధికారి మాధవి పరిశీలించారు. రామగిరి పోలీసులు బందోబస్తు నడుమ పరీక్ష ప్రశాంతంగా ముగిసింగ్. టెట్ పరీక్షలు జూన్ 2 వరకు జరుగుతాయి.

## క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలి

**- చందుర్తి ఎస్ఐ సిహెచ్ శ్రీకాంత్**

**సూర్య చందుర్తి**



క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలని సోమవారం రోజున మండల స్థాయి క్రీడలను ప్రారంభిస్తూ చందుర్తి ఎస్సై శ్రీకాంత్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారం చందుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువకులకు మండల స్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలని అన్నారు వాలీబాల్ పోటీలలో మండలానికి చెందిన 9 జట్లు కబడ్డీ పోటీలలో ఐదు జట్లు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు వాలీబాల్ కబడ్డీ పోటీలలో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన జట్లకు బహుమతులు అందజేసి అట్టి జట్ల నుండి జిల్లా స్థాయి లో జరిగే పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు

## ఇసుక పర్మిషన్ కోసం తహశీల్దార్ ఆఫీస్ ముందు నిరసన

**సూర్య కోనరావుపేట**

గృహ నిర్మాణాలకు గత రెండు నెలలుగా తహసిల్దార్ ఇసుక పర్మిషన్ ఇవ్వడం లేదని కోనరావుపేట గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయం ముందు. సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇసుక లేక రెండు నెలలుగా నూతనంగా నిర్మిస్తున్న గృహ నిర్మాణ పనులు ఆగిపోయాయని, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు.పర్మిషన్ ఇచ్చిన అక్కడి గ్రామస్తులు ఇసుక ట్రాక్టర్లను అడ్డుకోవడంతో అధికారులు పాలకులు పట్టించుకోవడం లేదన్నారు.ఇప్పటికైనా ఇసుకకు పర్మిషన్ ఇవ్వాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

## క్రీడలతో దేహదారుఢ్యంతో పాటు స్నేహభావం పెంపొందుతుంది

**- వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్**

**సూర్య బోయినపల్లి**



క్రీడలతో దేహదారుఢ్యం తో పాటు స్నేహభావం పెంపొందుతుందని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలనుసారం బోయిన్పల్లి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ ,కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు . అనంతరం సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల ప్రకారం యునైటెడ్ అగైనెస్ట్ డ్రగ్స్, కమ్యూనిటీ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. యువతకు ముఖ్యంగా డ్రగ్స్ పై అవగాహన కల్పించేందుకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందడంతోపాటు స్నేహభావం పెరుగుతుందని అన్నారు. మండల స్థాయిలో కనపరిచిన టీం లను జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని తెలిపారు.ఎలాంటి మనస్పర్ధలకు పోకుండా క్రీడల్లో పాల్గొనాలని ,గెలుపోవటములు సహజమని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా మేధాలాలని కోరారు. ఎస్సై పృథ్వీధర్ గౌడ్, సిబ్బంది గంగారం, తిరుపతి, సురేష్ కుమార్,పీఈటీలు బోయిని సంతోష్,నరహరి,అనిల్,నాన్యు , సీనియర్ క్రీడాకారులు మాధవ రెడ్డి,కంబోజీ రమేష్ లు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై దృష్టి సారించాలి

**- చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు**

**సూర్య కోనరావుపేట**



యువత క్రీడల పై దృష్టి సారించాలని, క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల ఆవరణలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి కబడ్డీ,వాలీబాల్ పోటీలను సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంత యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా,మాదక ద్రవ్యాల వినియోగం ద్వారా కలిగే అనర్థాల పట్ల యువతలో అవగాహన పెంపొందించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. మండల స్థాయిలో రాణించిన జట్లకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నామన్నారు. ఆసక్తిగల యువత ఈ పోటీలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది, మండల నాయకులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘులకు కామన్ సర్వీస్ సెంటర్స్ పోర్టల్ పై శిక్షణ కార్య క్రమాలు

**వివరాలు వెల్లడించిన డాక్టర్ యస్ఎల్ఎన్.టి శ్రీనివాస్ స్టేట్ కోఆర్డినేటర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత ప్రభుత్వం ప్రతిష్టత్మాకముగా చేపట్టిన సహకారం ద్వారా ఆర్థిక సమృద్ధి లో భాగముగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలలో కామన్ సర్వీసెస్ సెంటర్ పోర్టల్ లో ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘములకు అర్హత కల్పించుట ద్వారా ఆర్థిక వనరులను పెంచుటకు కేంద్ర ప్రభుత్వం విప్లవత్మాక నిర్ణయం తీసుకొనడం జరిగిందని, అందులో భాగముగా ప్రవేశపెట్టిన ఈ పోర్టల్ పై రానున్న మూడు మాసాలలో శిక్షణ లు చేపట్టడానికి, కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు ప్రకారం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు డాక్టర్ శ్రీనివాస్ చెప్పారు.కేంద్ర ప్రభుత్వం అందించిన గణంకాలు అనుసరించి తెలంగాణ రాష్ట్రము లో 390, ఆంధ్రప్రదేశ్ లో 1858సంఘముల పరిది లో ఈ శిక్షణ లు ఏర్పాటు చేయుటలో ఆయా రాష్ట్ర ప్రభుత్వం సహకారము తీసుకొనడం జరుగుతుందని, శిక్షణ అందించుటకు కేంద్ర%శీ% చే గుర్తుంచిన సాంకేతిక నిపుణులు పాల్గొంటున్నారని, దీనికి సంబందించిన పూర్తి ఆర్థిక సహాకారం కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ కల్పిస్తున్న దని, నేషనల్ కౌన్సిల్ ఫర్ కోఆపరేటివ్ ట్రైనింగ్, న్యూ ఢిల్లీ పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ శ్రీనివాస్ పత్రిక ప్రకటన ద్వారా తెలియచేసినారు.



# సూర్య

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

మంగళవారం 21 మే 2024 7


జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో...

# దోస్తీ మీట్-2024 క్రీడా పోటీలు

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సూర్య రాజన్న సిరిసిల్ల.

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్- 2024 పేరుతో మండల స్థాయి క్రీడా పోటీలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికితీయడంతోపాటు వారు చెడు వ్యసనాల పట్ల ఆకర్షితులు కాకుండా చైతన్యం చేసే ఉద్దేశంతో




ఈ పోటీలో నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాలకు చెందిన కబడ్డీ,వాలీబాల్ క్రీడాకారులు తమ జట్ల వివరాల ను ఈనెల 22లోగా ఆయా పోలీస్ స్టేషన లో నమోదు చేసుకోవాలని ఎస్పి కోరారు. ఈనెల 23 గురువారం నుండి ఆయా మండల కేంద్రాలలో కబడ్డీ,వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని ఇందులో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో కూడా పోటీలో నిర్వహించనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. దోస్తీ మీట్ 2024 పేరుతో నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలలో ఆసక్తిగల యువతి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

సూర్య సిరిసిల్ల టౌన్



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లు సకాలంలో చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమ వారం బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ లను సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ఆరు మాసాలు గడుస్తున్న విద్యావ్యవస్థను,విద్యార్థుల ను పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పటికైనా విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను ఈ విద్య సంవత్సరం ప్రారంభం కాకముందే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వంను హెచ్చరిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,నాయకులు ఒగ్గు అరవింద్,సామల శ్రీకాంత్,కొలపురం అరవింద్,కొడం నరేష్,నడిమేట్ల సందీప్,సమీ,వసీం అక్రం,బైరాగొని హర్షిత్,ఎండీ నదిమ్,నక్క ప్రశాంత్ పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

సూర్య సిరిసిల్ల టౌన్



కాంగ్రెస్ ప్రభుత్వము రైతులకు ఇచ్చిన హామీల ను వెంటనే అమ లు చేయాలని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై వివక్ష చూపుతున్నారని వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల చొప్పున నష్టపరిహారం తక్షణమే ఇవ్వాలని,వంద రోజులలోపు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇప్పటివరకు చేయలేదని అన్నారు. రైతు భరోసా కింద ఒక ఎకరాకు 15000 రూ,వరి ధాన్యం క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలుపరచలేదని అన్నారు.ఐకెపి సెంటర్ల లలో తరుగు తీయకుండా కొనుగోలు చేయాలని,పసలు బీమాను, ఎండిపోతున్న పంటలకు సాగునీరును, రైతులకు సబ్సిడీపై విత్తనాలను ప్రభుత్వం వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా వడగండ్ల వానకు నష్టపోయిన మామిడి రైతులకు ఎకరాకు లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడెపు రవీందర్,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్,ఎనగంటి నరేష్,జిల్లా అధికార ప్రతినిధి బార్కం నవీన్ యాదవ్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుంకరి బాలకిషన్,బండారి వెంకటేశ్వర్లు, గుండెల్లి వేణు,ఎర్రం విజయ్,ఊరకొండ రాజు,చొప్పదండి అంజన్న,ఆదిపెల్లి శ్రీనివాస్,చొప్పదండి శ్రీనివాస్, పంపరి అర్జున్,తాటిపాముల సత్యం,వేముల సురేష్,విశ్వనాథుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల భూమేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

సూర్య సిరిసిల్ల టౌన్



సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్క ర్ విగ్రహం వద్ద జిల్లాలోని ప్రముఖ న్యాయవాది,తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం న్యాయ సలహా దారు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పిట్టల భూమేష్ ముదిరాజ్ 50వ జన్మదిన వేడుకలను అభిమానులు,శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాల పైగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా పోరాటాలు చేసిన నాయకుడు పిట్టల భూమేష్ అని అన్నారు.ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమాలో మాజీ సర్పంచ్ల సంఘం వ్యవస్థాప కుడు బొడ్డు దేవయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏరెడ్డి మల్లారెడ్డి,జిల్లా అధ్యక్షు డు మిరియాలకార్ శ్రీనివాస్,ఉస్మానియా యునివర్సిటీ జాక్ నాయకుడు లింగంపల్లి రవితేజ,సా మల వెంకన్న, లింగంపల్లి మధూకర్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణీ

సూర్య చందుర్తి



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాను సా రం చందుర్తి మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ క్రికెట్ మండల స్థాయి టోర్నమెంట్ లో భాగంగా క్రీడాకారులకు చందుర్తి మండల కేంద్రానికి చెందిన యువకుడు పురగిరి క్షత్రియ పెరిక సంఘ అధ్యక్షులు మార్త మల్లేశం చందుర్తి ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రికెట్ క్రీడా సామాగ్రి తో పాటు క్రీడ దుస్తులను సోమవారం రోజున పంపిణీ చేశారు ఈ సందర్భంగా మల్లేషమును ఎస్సై శ్రీకాంత్ అభినందించగా క్రీడాకారులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు

## బీరప్ప ఉత్సవాల్లో బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు

సూర్య చందుర్తి



చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామంలో గత మూడు నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న బీరప్ప ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన ఉత్సవాల్లో వేములవాడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మి నరసింహ రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య నాయకులు యాదవ కుల సంఘ నాయకులు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎలాంటి ఆంక్షలు లేకుండా భేషరతుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- భాజపా అధ్వర్యంలో వేములవాడ ఆర్డీఓకు వినతిపత్రం సమర్పణ

సూర్య, వేములవాడ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యంతో రైతులు పండించిన ధాన్యం అకాల వర్షాలతో కళ్ళాల్లోనే ధాన్యం తడిసి మొలకెత్తుతున్నా ఇప్పటికీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయకపోవడంతో రైతులు నానా కష్టాలు పడుతున్నారని ఈ సమస్యపై బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పిలుపు మేరకు సోమవారం భాజపా అధ్వర్యంలో కళ్ళాల్లోనిలిచి పోయిన ధాన్యాన్ని,అకాల వర్షాలతో తడిచిన ధాన్యాన్ని భేషరతుగా ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టాలని వేములవాడ ఆర్డీఓ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో జాప్యం జరిగితే పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడుతామని మీడియా ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్,బిజెపి పట్టణ అధ్యక్షులు,కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు,అర్బన్ మండల అధ్యక్షులు చింతపల్లి వేంకటేశ్వర రావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోల కృష్ణ స్వామి,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్,జిల్లా కార్యదర్శి బుర్ర శేఖర్ గౌడ్,గడ్డమీద శ్రీనివాస్, పిన్నింటి హనుమాండ్లు,జింక అనిల్,గుడిసె మనోజ్,వివేక్ రెడ్డి,రాజ్ కుమార్,సురువు వెంకట్,ప్రశాంత్,తదితర భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాంపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు

సూర్య, వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన నాంపల్లి శ్రీలక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా రెండవ రోజు సోమవారం ఆలయంలో ఉదయం పంచామృత అభిషేకం, ధ్వజారోహణం,బలిహరణ, అగ్ని ప్రతిష్ట,వేద పారాయణాన్ని ఆలయ అర్చకులు రామాచారి, విజయ్ చారి నిర్వహించారు. మధ్యాహ్నం మంగళా శాసన, తీర్థప్రసాద వితరణ జరిగింది.

## యూఏఈ తెలుగు అసోసియేషన్ అధ్వర్యంలో ఆదికి ఘన సన్మానం

03 సూర్య, వేములవాడ



రాజన్నసిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దుబాయి పర్యటనలో భాగంగా అబుదాబి లో యూఏఈ తెలు గు అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తెలుగు అసోసియేషన్ కార్యవర్గం సమక్షంలో ఘనంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో యూఏఈ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు వివేక్,ఎమ్మెల్సీ బి. మహేశ్కు మార్ గౌడ్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

సూర్య చందుర్తి



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామం లోని భక్తాంజనేయ స్వామి దేవాలయం లో సోమవారం రోజున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ స్తులు సహకారంతో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ఉదయము వేద పండితులు పూజలు నిర్వహించగా గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు ఎడ్ల కిషన్ వారి సతీమణి లక్ష్మి దంపతులుస్వామి వారి కళ్యాణం ను నిర్వహించారు అనంతరం గ్రామానికి చెందిన గాలి పెల్లి కాశయ్య నల్లపు దివాకర్ కాపిల్ల శంకర్ కాపిల్ల నరేష్ ఎడ్ల మహేష్ ఎడ్ల నాగరాజు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో చందుర్తి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ నాయకులు శ్రీనివాస్ గణేష్ మహేష్ పోతరాజు నాగేశం భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఇటుక బట్టిల్లో బందీ అయిన బాల్యం

## - ఇటుక బట్టీలతో పర్యావరణ పై ప్రభావం



**సూర్య ఎండపల్లి**

ఎన్ని ప్రభుత్వాలు మారినా బాలల హక్కుల పై ఎన్ని చట్టాలు చేసినా బాల్యానికి భరోసా కలగడం లేదు. దీనికి ఉదాహరణే మండలంలోని గుల్లకోట గ్రామంలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీలు. గ్రామంలో ఇప్పటికే పదుల సంఖ్యలో ఇటుక బట్టిలు నిర్వహిస్తున్న యజమానులు స్వార్థం కోసం చిన్నారుల చేత పని చేయిస్తున్నారు. శనివారం మీడియా ప్రతినిధుల దృష్టికి విషయం రావడంతో ఫోటో కోసం క్షేత్ర స్థాయికి వెల్లి ఫోటో తీయగా ఎందుకు ఫోటోలు తీస్తున్నారని ఎదురు ప్రశ్నించడం కోసమెరుపు, ప్రభుత్వ నిబంధనలు పని చేయొద్దని చెబుతున్నా ఇటుక బట్టి నిర్వాహకులు మాత్రం చిన్నారుల తో పనిచేయిస్తూ అలాగే ఇటుక బట్టీల నుండి అనేక విషపూరితమైన నల్లని పొగ (నల్ల కార్బన్) ఎగసిపడుతుంది ఇది . కలుషిత ఉద్గారాలు దీనివల్ల కలుగుతాయి గాలి నాణ్యతను మానవ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి విషపూరిత కాలుష్య కారకాలు చుట్టుపక్కల జనాల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. ఇప్పటికైనా ,అధికారులు చిన్నారులను పని లో పెట్టకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, నిర్వాహుల పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# గోపులాపూర్ జంట హత్య కేసులో నిందితుల అరెస్ట్

## - ఈ హత్యలకు కారణమైన వారిని వదిలిపెట్టేది లేదు - జగిత్యాల డిఎస్పి రఘు చందర్



**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ లో ఈనెల 16న జరిగిన జంట హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు జగిత్యాల డిఎస్పి రఘు చందర్ తెలిపారు. సోమవారం ధర్మపురి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డిఎస్పి నిందితుల వివరాలను వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం 2016న గోపాలపూర్ గ్రామానికి చెందిన బుర్ర నవీన్, జగిత్యాల కు చెందిన అతని స్నేహితులు ఆరుగురు అదే గ్రామానికి చెందిన దీటి శ్రీనివాస్ అతని బాబాయ్ కొడుకు మహేష్ లను ఇంటి కొనుగోలు విషయంలో పాత గొడవలు మనసులో పెట్టుకొని ఇనుప పైపులు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేయగా దీటి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన మహేష్ ను అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మహేష్ మృతి చెందినట్లు తెలిపారు. శ్రీనివాస్ అక్క అటికెటి మమత ఫిర్యాదు మేరకు బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డికేసు నమోదు చేసినట్లు డిఎస్పి రఘు చందర్ తెలిపారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. గోపులాపూర్ గ్రామంలో దీటి తార, ఆమె కుమారుడు శ్రీనివాస్ లు 2018 సంవత్సరంలో తార తన బంధువు నాగుల అంజయ్య, అతని కుమారుడు రాజేష్ వద్ద ఇప్పుడు వాళ్లు ఉంటున్న ఇంటిని కొన్నారు. కానీ ఇదే ఇంటిని 2017 సంవత్సరంలో అంజయ్య తమకు అమ్మాడని తార ఇంటి పక్కనే ఉన్నటువంటి బుర్ర లక్ష్మి, ఆమె కొడుకులు నాగరాజు, నవీన్ లు కోర్టును ఆశ్రయించడం జరిగింది. 2023 లో కోర్టు ఆ సివిల్ కేసును కొట్టివేసింది. అప్పటినుండి ఆ రెండు కుటుంబాల మధ్య విభేదాలు ఉన్నాయి. ఈ నెల 16న రాత్రి వారి ఇంటి పక్కన ఉన్న దీటి తార, కొడుకు శ్రీనివాస్, దీటి మహేష్ లు దారిలో మంచం వేసుకొని తమకు అడ్డంగా పెట్టారని గొడవ జరిగింది. అట్టి గొడవ అనంతరం బుర్ర నవీన్ తమ ఇంటి పక్కన ఉన్న దీటి శ్రీనివాస్, అతనికి సహకరిస్తున్న దీటి మహేష్ లను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని అదే రోజు రాత్రి తమ స్నేహితులైన జికూరి పవన్, మొగిలిపాల రాజేందర్, బొమ్మల వెంకటేష్, నాచుపల్లి గంగరాజం, మనోజ్, చింతల శేషు, చొప్పరి అజయ్ లను జగిత్యాల నుండి పిలిపించుకొని వారికి తమ గొడవ విషయం చెప్పి ఎలాగైనా శ్రీనివాసును, మహేష్ ను చంపాలని అనుకున్నారు. వారు ఇంటి వద్ద ఉన్నది చూసి వారిపై ఇనుప రాడ్లు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారు. చుట్టుపక్కల వారు రాగా అక్కడి నుండి తమ వాహనాల్లో పారిపోయారు. దాడిలో దీటి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందగా, మహేష్ వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సోమవారం బుగ్గారం ఎక్స్ రోడ్ లో వాహనాల తనిఖీ చేస్తుండగా పై నిందితులు తమ వాహనాలలో వెళుతుండగా పట్టుకొని వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన ఇనుప పైపులు, కర్రలు, ఒక కారు, మోటార్ సైకిళ్లు (2), సెల్ ఫోన్స్ (7) స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇట్టి గొడవకు కారణమైన బుర్ర లక్ష్మి, నాగరాజు, వెంకటమ్మ, పూజ లపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని డీఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సీఐ రాం నరసింహారెడ్డి, బుగ్గారం, ధర్మపురి, వెల్గటూరు, గొల్లపల్లి ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పుడు డాక్యుమెంట్తో భూమి అమ్మిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**సూర్య, చొప్పదండి**

నకిలీ పత్రాల సృష్టించి భూమి అమ్మిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్ చేసినట్టు ఎస్ ఐ ఉపేంద్ర చారి తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం చొప్పదండి శివారులోని సర్వేనెంబర్ 301 లో గుర్రం రాంరెడ్డి అను వ్యక్తికి 65 గుంటల భూమి ఉంది. ఈ భూమిని గుర్రం రాంరెడ్డి 2010లో ముసిపట్ల దేవేందర్ రెడ్డి, అన్నాడి శ్రీకాంత్ రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులకు తన 65 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసాడు. తరువాత తన వాటాగా వచ్చిన 32 గుంటల భూమిని ముచిపట్ల దేవేందర్ రెడ్డి, చొప్పదండి కి చెందిన కొత్తూరు అంజయ్య, సుద్దాల వెంకటస్వామి అను వారి ఇద్దరికీ 2019 సంవత్సరంలో విక్రయ ఒప్పందం ఉపసంహరించుకోలేని జిపిఏ చేసాడు. తరువాత ఆ భూమిలో ఆరు గుంటల భూమిని నిందితులు సుద్దాల వెంకటస్వామి, కొత్తూరు ఆంజనేయులు సుల్తానాబాద్ మండలం ఎలిగేడుకు చెందిన చిలుక బాలమణి ఆమెకు రిజిస్ట్రేషన్ చేసారు. తరువాత కళ్లెం అంజి రెడ్డి అనే వ్యక్తికి పై నిందితులు మిగతా 26 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసారు. అనంతరం 301 సర్వే నెంబర్ లో సుద్దాల వెంకటస్వామికి, కొత్తూరు అంజయ్య లకు ఎలాంటి భూమి హక్కులు లేకుండా పాత జిపిఏ డాక్యుమెంటుతో కరీంనగర్ కు చెందిన వైద్యుల మహేందర్ రెడ్డి అనే అతని దగ్గర దాదాపు 8 లక్షల రూపాయలు తీసుకొని దొంగ రిజిస్ట్రేషన్ చేసారు. అతనికి మోకా ఇప్పిస్తామని చాలా రోజుల నుంచి తిప్పించుకుంటూ తప్పేది లేక భూమి లేదు ఏమి లేదు ఇంకొకసారి అడిగితే అంతు చూస్తామని బెదిరించారు. ఫిర్యాదుదారుడు మహేందర్ రెడ్డి వైద్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణలో నేరం రుజువు కావడంతో సోమవారం సుద్దాల వెంకటస్వామి, కొత్తూరు ఆంజనేయులు ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.



# గ్రీవెన్స్ డే ద్వారా బాధితులకు సత్వర న్యాయం

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి, ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకే ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని, బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ వెల్లడించారు.



# శివ నామస్మరణతో మారు మోగుతున్న రాజన్నాలయం

## - సెలవులు దగ్గర పడుతుండడంతో పెరిగిన భక్తుల రద్దీ

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి సన్నిధికి సోమవారం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. కోడె, స్పెషల్ దర్శనం, శీఘ్ర దర్శనం, క్యూ లైన్లు పూర్తిగా భక్తులతో నిండిపోయాయి. వేకువజాము నుండే భక్తులు తలనీలాలు సమర్పించి, ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి, కోడె మొక్కుల చెల్లింపుకై గంటల తరబడి క్యూలైన్లలో వేచి కోడెమొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి దర్శనానికి దాదాపు నాలుగు నుండి ఐదు గంటల సమయం పట్టింది. పిల్లల విద్యాసంస్థలకు సెలవులు దగ్గర పడుతుండడంతో భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. రానున్న రోజుల్లో కూడా భక్తుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని, పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా చల్లని త్రాగునీరుతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# ఈ నెల 30 నుండి కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు

## - కలెక్టర్ షేఖ్ యాస్మిన్ భాషా

**సూర్య జగిత్యాల**



ఈ నెల 30 నుండి జూన్ 01 వరకు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. శ్రీ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా క్షేత్ర సంప్రదాయ సారముగా హోమ, పూజ, అర్చనాది సేవలతో పాటు ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. ఈ సందర్భంగా జయంతోత్సవము ఆహ్వాన ప్రతులను, పోస్టర్ ను కలెక్టర్ సోమవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, కలెక్టరేట్ ఏవో హన్మంత రావు, కొండగట్టు ఆలయ ఈ ఓ.ల్ చంద్ర శేఖర్, డిప్యూటీ ఈ ఓ అంజయ్య పాల్గొన్నారు.

# రైతులకు సేవలు అందించడంలో కృషి విజ్ఞాన కేంద్రం ముందంజ

## -రామగిరి ఖిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఏ.శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రైతులకు సేవలు అందించడంలో కృషి విజ్ఞాన కేంద్రం ముందంజలో ఉంటుందని కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఏ.శ్రీనివాస్ అన్నారు. భారతదేశంలో కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం ఎల్లవేళలా రైతులకు అందిస్తున్న సేవలు గురించి మరియు రైతు అభివృద్ధి కార్యక్రమాల గురించి హాజరైన రైతులకు వివరించారు. ఇందులో ముఖ్యంగా కృషి విజ్ఞాన కేంద్రం నూతన సాంకేతికతల పైన క్షేత్ర ప్రదర్శనలు, ప్రథమ శ్రేణి ప్రదర్శనలను రైతు క్షేత్రంలో నిర్వహిస్తూ సాంకేతికతల పనితీరును రైతు క్షేత్రంలోనే అంచనా వేయడం జరుగుతుంది. నూతన సాంకేతికతల పైన రైతులకు అవగాహన కల్పిస్తూ రైతుల చేత కొత్త సాంకేతికతలను వాడేలా



ప్రోత్సహిస్తున్నారని అన్నారు. నూతన సాంకేతికతల పైన మరియు వ్యవసాయ దాని అనుబంధ రంగాలు అయిన గృహ విజ్ఞాన శాస్త్రం మరియు పశు సంబంధం విభాగం కి సంబంధించి రైతుల సమస్యలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతు అభివృద్ధికి తోడ్పడుతున్నామని వివరించారు. కాలానుగుణంగా చీడపీడల సమాచారాన్ని ప్రతి పంటకు అంచనా వేస్తూ అనుబంధ సమాచారాన్ని చరవాణి సహాయంతో రైతులకు ఎప్పటికప్పుడు చేరవేస్తున్నామని తెలిపారు. షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక ద్వారా వారి అవసరాలకు తగినట్లుగా శిక్షణ కార్యక్రమాలు మరియు వ్యవసాయ పనిముట్లను అందజేయడం జరుగుతుందని శాస్త్రవేత్తల బృందం రైతులకు తెలిపారు.

అంతేకాకుండా కృషి విజ్ఞాన కేంద్రం ప్రతి సంవత్సరం మట్టి నమూనా పరీక్షలు నిర్వహిస్తూ మట్టి పరీక్ష ఆధారంగా మట్టి ఆరోగ్య కార్డులను రైతులకు అందజేస్తూ దాని ద్వారా ఎరువుల యాజమాన్యాన్ని పంట కనుగుణంగా సూచించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా మహిళలకి మగ్గం డిజైనింగ్ మీద మరియు అద్దకము, విలువ జోడింపు అంశాల మీద శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. రైతులు ఈ విషయాన్ని గమనిస్తూ కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను గుర్తించి కృషి విజ్ఞాన కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని విశ్వ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం రైతులను కోరారు. ఈ కార్యక్రమం అనంతరం శాస్త్రవేత్తల బృందం రైతులతో కలిసి విజ్ఞాన కేంద్రాల స్వర్ణోత్సవ ర్యాలీలో పాల్గొన్నది. ఈ కార్యక్రమంలో పన్నూరు మరియు రత్నాపూర్ గ్రామంలోని 95 మంది రైతులు మరియు శాస్త్రవేత్తలు డాక్టర్ వై.వెంకన్న, బి భాస్కర్ రావు, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ కిరణ్ పెళ్లి, నవ్య మరియు డాక్టర్ అర్చన, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు పమాద భీమా చెక్కు అందజేత

### - వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి : చల్మెడ లక్ష్మీ నరసింహా రావు

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ అర్బన్ మండలం, రుద్రవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పాముల పర్శయ్య ఇటీవల ప్రమాదంలో గాయపడి మృతి చెందగా వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున రూ. 2 లక్షల విలువగల ప్రమాద బీమా చెక్కును సోమవారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.వారి వెంట జెడ్పిటిసి మ్యాకల రవి, ఎంపీటీసీ రవిచంద్రరావు,సీనియర్ నాయకులు రమణ రావు, హరీకృష్ణ, రాజిరెడ్డి, కట్ట తిరుపతి, కట్ట శ్రీనివాస్, రవి, అరుణ్, మహేష్, శ్రీకాంత్, పర్శరాములు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తడిచిన వడ్లను ఎలాంటి కొత లేకుండా కొనుగోలు చేయాలి

### - అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన మండల బిజెపి నాయకులు

**సూర్య మల్యాల**



అకాల వర్షాలకు తడిసిన వడ్ల ను ఎలాంటి కొత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని మండల బిజెపి నాయకులు డిమాండ్ చేశారు సోమవారం మల్యాల మండల కేంద్రంలో బిజెపి నాయకులు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మునిందర్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 2 నెలలు గా కల్లాల మీద ఉన్న దాన్యం కొనుగోలు ప్రభుత్వం చేయక రైతులు ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తప్ప తాలు పేరు తో తేమ శాతం రావటం లేదని వడ్లు కొనటం లేదు. అకాల వర్షాలకుదాన్యం తడిసి రైతులు ఇంకా ఇబ్బంది పడుతున్న రైతు ల తడిసిన వడ్లు ఎలాంటి కొత లేకుండా కొనుగోలు చేయాలి. సన్న రకం.. దొడ్డు రకం.. వడ్ల అన్నిటికి 500 బోనస్ ఇవ్వాలి. అన్నారు ఈ కార్యక్రమంలో మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు చైతన్య మండలాధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్ కుమార్. నల్గొండ సురేష్ కటకం లత. అవుదుర్తి రమ మల్లేశం యాదవ్. బూత్ కమిటీ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజనులకు అండగా వనవాసి కళ్యాణ పరిషత్

**సూర్య,రాయికల్**



ఆదివాసి గిరిజనులకు అండగా వనవాసి కళ్యాణ పరిషత్ సేవలు అందివ్వడం జరుగుతున్నదని వనవాసి కళ్యాణ పరిషత్ అఖిలభారత రక్ష ప్రముఖ గిరీష్ అన్నారు.రాయికల్ పట్టణంలోని జీఎంఆర్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న వృత్తి విద్యా సర్టిఫికెట్ కోర్స్ లో నైపుణ్యం పొందుతున్న ట్రస్ట్ ను వనవాసి కళ్యాణ పరిషత్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నీ పర్యవేక్షించి,ట్రస్ట్ ద్వారా లబ్ధి పొందుతూ ఉపాధి చెందిన విద్యార్థులతో సమావేశమై,వారి బాగోగులు ట్రస్ట్ నిర్వహణతో వారికి చేకూరిన లాభాలను అడిగి తెలుసుకున్నారు. దేశ రాష్ట్రస్థాయిలో గిరిజన ఆదివాసీలకు విద్య వైద్యం ఉపాధి వంటి అంశాలలో అండగా నిలిచేందుకు వనవాసి కళ్యాణ పరిషత్ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని వాటిని గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.వీరి వెంట సుప్రీం కోర్టు అడ్వకెట్ శైన్ జీ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కేంద్ర సింగ్, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ డా.రాజారెడ్డి,కల్లెడ ధర్మపురి,ట్రస్ట్ ప్రిన్సిపల్ మహేష్, ఉపాధ్యాయులు నాగేందర్,ప్రమోద్,వనవాసి గిరిజన నాయకులు తదితరులు ఉన్నారు.

## మట్టి తరలింపుపై అధికారులకు లీగల్ నోటీసులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామంలోని చెరువులో మట్టి తవ్వకం పై మండల టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బొమ్మగారి అనిల్ అధికారులకు లీగల్ నోటీసులు పంపించారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు పర్మిషన్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలించడంపై గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి, మండల ఎంపీడీవోకు, మండల తాసిల్దార్ కు పెద్దపల్లి జిల్లా డిపిఓ కు, మంథని ఆర్డీవో కు, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు, మంథని ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు, పెద్దపల్లి ఆర్టీవో కు, ఎన్బిసి బ్రిక్స్ ప్రోపరేటర్ సదయ్యకు అడ్వకేట్ ఏ. రమేష్ బాబు ద్వారా అనిల్ లీగల్ నోటీసులు పంపించారు. ఎన్నికల ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోర్టును ఆశ్రయించాడు.

## తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలి

### - జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య

**సూర్య బోయినపల్లి**



వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలి అని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం కేంద్రంలో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో రికార్డులను తనిఖీ చేసి గ్రామం లో రోజువారీగా తాగునీరు సరపర అవుతుందా అని అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు రోజు వస్తుందా అని అడిగారు. గ్రామంలోని పంచాయతీ బావుల నుండి నీరు సరఫరా అయితే ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని అన్నారు .వేసవి కాలం దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు తరచు నీటి ట్యాంకులను శుభ్రం చేయాలని సూచించారు. అనంతరం కంపోస్ట్ షెడ్డు, నర్సరీ,వైకుంఠ ధామం, ప్లాంటేషన్, ఓపెన్ వెల్ లను పరిశీలించారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి గంగ తిలక్ కార్యదర్శి రాజ సులోచన సిబ్బంది ఉన్నారు.

## ధాన్యం కొనుగోలును వెంటనే పూర్తి చేయాలనీ తహసీల్దార్ కు వినతి పత్రం

**సూర్య చందుర్తి**



ధాన్యం కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని చందుర్తి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కి వినతి పత్రం ను బీజేపీ శ్రేణులు అందజేశారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఫోన్చెట్టి రాకేష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ఇప్పటికీ పూర్తి కాలేదు అకాల వర్షాల వల్ల రైతుల ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయిఅని వెంటనే పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు పూర్తిచేసి రైతులను ఆదుకోవాలని అదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీగా ఇచ్చిన వారికి 500 బోనస్ అలాగే పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శులు చింతకుంట గంగాధర్ చిరం తిరుపతి నాయకులు పేరుక గంగరాజు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి ఓరగంటి విజయ్ మద్రి మల్లేశం తిరుపతి నాయక్ చింతకుంట సాగర్ చిలుముల హనుమాచారి విజేందర్ మల్లేశం రాజు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు

## కార్యకర్తను పరామర్శించిన చల్మెడ

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ అర్బన్ మండలం, రుద్రవరం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త వంకాయల గట్టయ్యకు ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సోమవారం గట్టయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు. జడ్పిటిసి మేకల రవి,ఎంపీటీసీ రవిచంద్రరావు, సీనియర్ నాయకులు రమణారావు,హరికృష్ణ, రాజిరెడ్డి,కట్ట తిరుపతి, శ్రీనివాస్,రవి,అరుణ్, మహేష్, శ్రీకాంత్,పరశురాములు, శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## బాల నృత్యకారిని అంజనశ్రీ కి ఆర్థిక సాయం

### - కళను ప్రోత్సహించేందుకు చేయూత

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన బాల నృత్యకా రిని బొమ్మకంటి అంజన శ్రీ కి విశ్వశాంతి ఉన్నత పాఠశాల అధినేత మచ్చ గంగాధర్ ఆర్థిక సాయం అందజేశారు. వికలాంగు రాలు అయినప్పటికీ సాంస్కృతిక, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మండల,జిల్లా,రాష్ట్ర ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింప చేసిన చిన్నారి అంజనశ్రీ కి అండగా ఉండేందుకు తాను ఈ ఆర్థిక సాయం అందజేసినట్లు విశ్వశాంతి అధినేత మచ్చ గంగాధర్ తెలిపారు.నాట్య కళాకారిని సుధా చంద్రన్ ను ఆదర్శంగా తీసుకొని,కూచిపూడి నృత్యంలో అత్యంత ప్రతిభ కనబరుస్తున్న అంజన శ్రీ కి తన వంతు సహకారం అందివ్వడం జరుగుతుందని,మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి అంజనాశ్రీ కళల్లో మరింత రాణించే విధంగా అండగా ఉండేందుకు ఆర్థిక సాయం అందివ్వాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా అంజనాశ్రీ తండ్రి నాగరాజుకు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హామీలన్నీ పేపర్లకే పరిమితమా!

## - బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి

**సూర్య ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కి రైతాంగాన్ని ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు.. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు తోడు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి వలన మా ప్రాంతంలోని రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని, బీజేపీ జిల్లా నాయకత్వం పిలుపు మేరకు రైతుల ఇబ్బందులను తెలుసుకోవడానికి రెండు రోజులుగా వడ్ల కల్లాల సందర్శనకు వెళ్లి రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశామని, వడ్ల కొనుగోలు ప్రక్రియ ఆలస్యం చేస్తుండటంతో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిద్రాహారాలు మాని కొన్ని రోజులుగా పడిగాపులు కాస్తున్నారని, దీనికితోడు అకాల వర్షాల నుంచి కాపాడేందుకు సరిపడా టార్పలిన్ కవర్లు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం విఫలమైందని, దీంతో పదే పదే తడుస్తున్న ధాన్యాన్ని తిరిగి ఆరబెట్టేందుకు రైతులు తిండి తిప్పలు మాని అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు తడవకుండా కనీస సౌకర్యాలు కల్పించకపోవడం శోచనీయమని, అయినా ఇబ్బందులను అధిగమిస్తూ అన్నదాతలు వడ్లను ఆరబెట్టి నప్పటికీ సకాలంలో వాటిని కొని వారికి విముక్తి కలిగించే నాథుడే కరువయ్యారని అన్నారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఆదేశాలకు అనుగుణంగా జరుగుతున్న దాఖలలే లేకపోవడం విచారకరమని, తాలు, తరుగు, తేమ పేరుతో క్వింటాలుకు 5 నుండి 10 కిలోల కోత పెడుతూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా క్వింటాలుకు రూ.200 నుండి రూ.500 ల వరకు రైతులు నష్టపోతున్నారని, సీఎం ఆదేశాలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని తెలిసిపోయిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోగా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఒక్కో ఎకరాకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సుమారు 6 నెలలైనా రైతు భరోసా కింద రైతుకు సాయం అందలేదని, రూ.2 లక్షల రుణమాఫీ కాలేదని, పండించిన పంటకు డబ్బులు రాక, ప్రభుత్వం నుండి సాయం అందక, చేసిన అప్పులు తీరక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఈ తరుణంలో రైతన్నకు అండగా ఉంటూ అన్ని విధాలా ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ పక్షాన కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, కంకణాల సురేందర్ రెడ్డి,మట్ట పవన్ రెడ్డి,గుత్తికొండ రాంబాబు, నర్రా మధుకర్ రెడ్డి,జంగం సమ్మయ్య, కళాల సంజీవ్,పుట్ట శ్రీధర్,చల్ల జగన్ రెడ్డి,మామిడి విజయ్,నరెడ్ల అనిల్,శ్రీకాంత్, గాజ రవితేజ,మట్ట అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి

**- తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ శ్రేణులు**

**సూర్య తిమ్మాపూర్**



అకాల వర్షాల తాకిడితో నష్టపోయి న రైతుల సమస్యలతో పాటుగా పలు నష్టాల విషయాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి భాధితుల కు న్యాయం చేయాలని తిమ్మాపూర్ బీజేపీ నాయకులు తహసీల్దార్ కోడెం కనకయ్య కు వినతిపత్రం ఇచ్చారు.బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పిలుపుమేరకు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు న్యాయం చేసే కార్యక్రమాలలో భాగంగా సోమవారం బీజేపీ మండల అధ్యక్షులు సుగు ర్తి జగదీశ్వరాచారి నాయకులతో తహసీల్దార్ ను కలిశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇంకా కొనుగోళ్లు పూర్తి కాలేదని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అధికారంలోకి వచ్చిన వెంటనే ఎకరానికి బోనస్ 500 లు ఇస్తామన్నటువంటి హామీ ఏదని ప్రశ్నించారు.తరుగు, తాలు తో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని వినతిపత్రంలో పేర్కొన్నారు.గతంలో వచ్చిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు 10 వేల చొప్పున ఇస్తామన్నటువంటి పరిహారం ఇంకా ఇవ్వలేదని ఆరోపించారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన వారికి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భాధితులకు అండగా ఉండే విషయంలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి చొరవ తీసుకోవాలని కోరారు. జిల్లా ఈసీ మెంబర్ చింతం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,మామిడి రాజు,వేల్పుల అనిల్,రామిడి మహేందర్ రెడ్డి,పసుపుల రాజమల్లు తదితరులు తహసీల్దార్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## జన్మదినం సందర్భంగా అన్నదానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మేముసైతం యువసేన ఫౌండేషన్ అధ్యక్షురాలు స్వప్న పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని రేకుర్తి లో నిరుపేద కుటుంబల పిల్లలకు మంచిగా చదువుకోవడానికి అవసరమైన బుక్కులు, పెన్నులు, స్టేషనరీ, మహిళలకు చీరలు,గాజులు, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షురాలు చకీలం స్వప్న మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా పేద కుటుంబాలలో నా పుట్టినరోజు జరుపుకోవాలని ఉద్దేశంతో నిరుపేద మహిళ సమక్షంలో పుట్టినరోజు జరుపుకోవడం జరిగింది.ఇలా జరుపుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఎందరో నాకోసం ప్రతి సంవత్సరం నా పుట్టినరోజునా పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తుండడం ఇతర ఊర్లలో వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు నిరుపేదలకు చేయుట కార్యక్రమాలు చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులపై సమీక్ష

**సూర్య ఇబ్రహీంపట్నం**

మండలంలోని 17 ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కింద రూ 1.30 లక్షలు మంజూరు అయినట్లు ఎంపీడీవో మహేందర్ రెడ్డి తెలిపారు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులు నిర్వహణపై గ్రామాల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద మంజూరైన నిధులతో మౌలిక వసతులు కల్పనకు జూన్ 2లోగా పనులను పూర్తి చేయాలని ప్రత్యేక అధికారులకు సూచించారు. అలాగే గ్రామాల్లో వారానికి రెండుసార్లు ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలన్నారు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాలన్నారు తాసిల్దార్ ప్రసాద్ మండల వ్యవసాయ అధికారి దీపిక ఎంపీ ఓ కృపాకర్ విశ్వవిద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మిషన్ అరుణ పాల్గొన్నారు

## కార్పొరేట్ విద్యావ్యవస్థను రద్దు చేయాలి

**సూర్య, హుజురాబాద్**

పేదల పాలిట శాపంలా మారిన కార్పొరేట్ విద్యా వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి. అభిలాష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలను కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేట్ విద్యా సంస్థలైన నారాయణ, శ్రీ చైతన్య లాంటి పాఠశాలను పూర్తిగా రద్దు చేయాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరుతో దోపిడికి గురి చేసి, ఈ టెక్నో, కరిక్యులమ్, ఐపియల్, ఒలింపియాడ్ అంటూ పలు పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత%శీ%లో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ఫిట్ నెస్ లేని పాఠశాల బస్సులను అధికారులు సీజ్ చేసి కేస్ బుక్ చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను డీఈవో సందర్శించి సమస్యలను పరిష్కారించాలని, ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించే విధంగా చూడాలని కోరారు. హుజురాబాద్ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సంబంధిత అధికారులు పరిష్కారం చూపని యెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి

**సూర్య కోనరావుపేట**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మహిళను మెరుగైన వైద్యం కోసం తరలిస్తుంచగా చికిత్స పొందుతూ మృతి చెందింది.పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం....గంగాధర మండలం రంగారావుపల్లికి చెందిన సందవెని రేణుక (28) తల్లిగారి ఊరైన సిరిసిల్ల పట్టణంలోని రగుడుకు ఇటీవల వచ్చింది. ఈ క్రమంలో ఆదివారం రగుడు నుండి కోనరావుపేట మండలంలోని శివంగలపల్లిలోని బంధువుల ఇంట్లో ఫంక్షన్ కు వెళ్ళి రాత్రి తిరిగి ఆటోలో వెళుతుండగా మండలంలోని కొలనూరు స్కూల్ సమీపంలో కోనరావుపేట వైపు వెళ్తున్న డీసీఎం వ్యాను ఆటోను ఢీకొట్టడంతో రేణుక ఆటోలో నుండి కింద పడింది. దీంతో తీవ్ర గాయాల పాలైన రేణుకను సోదరుడు శేఖర్ సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి భర్త వెంకటేష్ గల్ఫ్ లో ఉండగా, ఒక కుమారుడు కూతురు ఉన్నారు. మృతురాలి సోదరుడు పోచవెని శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**సూర్య, వీణవంక**



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని వీణవంక మండల భారతీయ జనతా మండల పార్టీ అధ్వర్యంలో మండల తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు ఎకరాకు రూ. 15, 000 రైతు భరోసా, కౌలు రైతులకు కూడా ఎకరానికి రూ. 15,000 రైతు భరోసా, రైతు కూలీలకు 12000 రూపాయలు, ప్రతి క్వింటాల్ ధాన్యానికి 500 రూపాయలు బోనస్, రెండు లక్షల రూపాయల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి నరసింహరాజు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి, బిజెపి నాయకులు పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, ముత్యాల రవీందర్, కుమార్, కర్రె నాని, సునీల్, అశోక్, రాకేష్ పాల్గొన్నారు.

## హైన దాడిలో మూగ జీవి బలి..

**సూర్య చిగురు మామిడి**

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని శ్రీరామోజు బ్రహ్మచారికి చెందిన దుడ్డేను హైనా దాడి చేసి హతమార్చినట్లు గుర్తించారు. సోమవారం ఉదయం దొడ్డెను కట్టేసిన ప్రాంతానికి వెళ్లి చూడగా కొంత దూరం ఈడ్చుకు వెళ్లి హతమార్చిన ఆనవాళ్లను గుర్తించినట్లు తెలిపారు. దాదాపు 15 వేల విలువ చేసే దుడ్డేను కోల్పోవడంతో ఆర్థికంగా నష్టపోయినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## అభాగ్యులకు అండగా జయన్న ఫౌండేషన్

**- సొంత ఖర్చులతో అంబులెన్స్, వాటర్ ప్లాంట్ ఏర్పాటు**

**- ప్రజా సేవలో ముందున్న గుడిపాటి జైపాల్ రెడ్డి-సరితలు**

**సూర్య, హుజురాబాద్**



ఆ....దంపతులు మానవసేవ యే..... మాధవ సేవగా భావిం చారు... అందుకే ప్రజాసేవ నే పరమావధిగా భావించి... జయ న్న ఫౌండేషన్ స్థాపించి... సొంత ఖర్చులతో గ్రామ ప్రజల కోసం అంబులెన్స్, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి నిజమైన ప్రజాసేవకులు అనిపించుకున్నారు సింగపూర్ ఎంపిటిసి సభ్యురాలు గుడిపాటి సరిత జైపాల్ రెడ్డిలు. రాజకీయం అంటేనే ఎన్నికల ముందు డబ్బు ఖర్చు పెట్టి గెలిచిన తర్వాత ఎలా సంపాదించాలనే ఆలోచన ఉన్న ఈ తరం రాజకీయ నాయకులకు భిన్నంగా నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ఆపదలో ఉన్న వారికి మేమున్నామంటూ అపన్నహస్తం అందిస్తూ ముందున్నారు సరిత జైపాల్ రెడ్డి దంపతులు.హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో గత ఎన్నికల్లో ఎంపీటీసీ సభ్యురాలుగా గెలిచిన గుడిపాటి సరిత, ఆమె భర్త జైపాల్ రెడ్డి లు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండేవారు. గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుకు వచ్చి నేనున్నానంటూ వారికి తోచిన సహాయం జైపాల్ రెడ్డి దంపతులు చేసేవారు. జైపాల్ రెడ్డి హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో ప్రైవేటు గా పని చేస్తూ హుజూరాబాద్ మండలంలో సుమారు 1000 మందికి వివిధ రకాల అపరేషన్లను ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో చేయించి వారికి అండగా నిలిచారు. గ్రామంలో మంచినీటి అవసరాలు తీర్చడం కోసం ఎస్సీ కాలనీలో తన సొంత ఖర్చుతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి శుద్ధమైన నీటిని వారు తాగే విధంగా చేశారు. ఇంతే కాకుండా సొంత ఖర్చుతో అంబులెన్స్ ను కొని ప్రజల వైద్య అవసరాల కోసం ఫోన్ చేస్తే కరీంనగర్, వరంగల్ ప్రాంతాలలోని ఆసుపత్రులకు ఉచితంగా రోగులను తీసుకెళ్తారు. హుజురాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు పుస్తకాలను, యూనిఫామ్ లు, షూలు, ఇతర వస్తువులను నిత్యావసరాల పంపిణి చేశారు. కోవిడ్ సమయంలోనూ వలస కార్మికులకు ఆహారం, నిత్యావసరాలు అందించడంతో పాటు తన సొంత మండలమైన సింగాపూర్లో పేదలకు నిత్యావసర సరుకులను అందజేశారు. కోవిడ్లో కరోనా బారిన పడిన చాలా మందిని హైదరాబాద్లోని ఆస్పత్రులకు తరలించి వైద్య సేవలు అందించారు. కరోనాతో చనిపోయిన వారి దాహన సంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. ఏది ఏమైనా ప్రజా సేవలో ముందున్న జైపాల్ రెడ్డి దంపతులను పలువురు అభినందించారు.

# అ"పూర్వ విద్యార్థుల సమ్మేళనం - 2006 -2007 గన్నేరువరం

**సూర్య గన్నేరువరం**

అపురూపమైన ఆ రోజులెంతో అమూల్యమైనవి.. 18 వసంతాల వెనుక దాగిన ఆత్మీయత నేడు ఆహ్వానిస్తోంది. స్నేహపరిమళాలతో ఆనందంగా పసి ప్రాయపు జీవన ఉషోదయపు వాకిళ్ళలో జ్ఞాన బీజాలెన్నో చల్లుతూ అక్షరాల ఆలింగనంతో నిత్యం ప్రకాశించే ఈ జ్యోతులకు కుసుమ వందనాలు. చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకుని పదో తరగతి పూర్తయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, రాజకీయ ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. గన్నేరువరం మండలకేంద్రంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 2006- 2007 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆదివారం గన్నేరువరం మండల కేంద్రం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. ఉపాధ్యాయులు కలిసి సరస్వతి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు మెమొంట్ ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న విద్యార్థులు, మరియు ఉపాధ్యాయులు పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు తమపిల్లలు చదువుల గురించి వివరాలు చెప్పుకుంటు ఎంతో



ఆనందోత్సాహాలతో గడిపారు. అనంతరం తోటి విద్యార్థులు వివిధ రకాలుగా మరణించడంతో రెండు నిమిషాలు ఉపాధ్యాయులతో మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రిటైర్డ్ హెచ్ఎం మాధవరెడ్డి, లక్ష్మయ్య,పిఈటీ సంపత్ రావు, తిరుపతి రెడ్డి, అబ్దుల్ బాసిక్, లక్ష్మీనారాయణ చారి, టైపిస్ట్ రామస్వామి, శ్రీమన్ రావు, మల్లేశం, విద్యార్థులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి,బుర్ర రాజ్ కోటి గౌడ్,మహేందర్ రెడ్డి,నక్క తిరుపతి, తిప్పర్తి పరిపూర్ణ చారి, సంజువ్,జీవన్, రాపోలు వెంకటేష్,డి. అజయ్, ఎం.మధు,బుర్ర శ్రీకర్ గౌడ్,కూన రమాదేవి,శ్రీయత, శ్రీవాని, సంగీత,సాగరిక,సరితా,మమత,నవిత,స్రవంతి,లత,సమత, సంతోషిని,శారద పూర్వ తోటి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలి

**సూర్య,చొప్పదండి**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని బిజెపి చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి ఆధ్వ ర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చొప్పదండి ఎమ్మార్వో జె. నరెందర్ గారికి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షా లకు తోడు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణితో రైతులకు పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని అన్నారు.వడ్ల కొనుగోలు ప్రక్రియ ఆలస్యం చేస్తుండడంతో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిద్రాహారాలు మానుకొని రోజులుగా అడిగాపులు కాస్తున్నారని పేర్కొన్నారు.దీనికి తోడు అకాల వర్షం నుంచి కాపాడేందుకు సరిపడా టార్పాలిన్ కవర్లు అందు బాటులో ఉంచ డంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.వర్షాలకు తడుస్తున్న ధాన్యాన్ని తిరిగి ఆరబెట్టేందుకు రైతులు తిండి తిప్పలు మని అష్ట కష్టా పడుతున్నారని అన్నారు. 500 రూపాయలు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతు భరోసా 15వేల రూపాయలు, అలాగే 2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు తొట కొటేష్ , మండల ప్రధాన కార్యదర్శి గొల్ల గట్టయ్య ,భుపాలపట్నం తాజ మాజీ ఉప సర్పంచ్ కిట్టు గౌడ్ దళిత మోర్చ ఉపాధ్యక్ష్యులు చాతర్ల శ్రీనివాస్,కుక్కల అంజయ్య ,జూపక లక్ష్మయ్య , ఎడ్ల సురేష్, ఉరడి విఠల్ , కైరి రామకృష్ణ,గుంటి అయిలయ్య, పాల్గొన్నారు.

## నేతన్నల యార్న్ సబ్సిడీ వెంటనే విడుదల చేయాలి

**-సిఐటియు తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

బతుకమ్మ చీరల ఉత్పత్తిలో పాల్గొన్న నేత కార్మికులకు రావలసిన యార్న్ సబ్సిడీ డబ్బులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు తెలంగాణ పవర్లు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముషం రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో 10% యార్న్ సబ్సిడీ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక చేనేత జౌళి శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు సాగర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మోసం రమేష్,జిల్లా అధ్యక్షులు కోడం రమణలు మాట్లాడుతూ రాష్ట్ర చేనేత జౌళి శాఖ డైరెక్టర్ అలుగు వర్షిని సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను సంక్షోభంలోకి నెట్టే విధంగా కార్మికులకు ఉపాధి దూరం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నేతన్నలకు అందించే 10 % యారన్ సబ్సిడీ, త్రిఫ్ట్ పథకం, నేతన్నకు చేయూత పథకాలకు సంబంధించి కార్మికులకు నష్టం కలిగించే విధంగా, ఎవరితో సంప్రదించకుండానే ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ సిరిసిల్లలో నేతన్నల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా డైరెక్టర్ అలుగు వర్షిని వస్త్ర పరిశ్రమకు, వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన కార్మికులకు నష్టం కలిగించే విధానాలను మానుకొని కార్మికులకు నిరంతరం ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులకు రావలసిన 10 శాతం యారన్ సబ్సిడీ డబ్బులు తగ్గించకుండా గతంలో ఇచ్చిన మాదిరిగానే మీటర్ కు 1 . 42 పైసల చొప్పున కాలయాపన చేయకుండా వెంటనే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలపై వెంటనే సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే 24, శుక్రవారం రోజున కార్మికులందరితో పెద్ద ఎత్తున చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టి,చేనేత జౌళి శాఖ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నక్క దేవదాస్ , గుండు రమేష్ , కంది మల్లేశం , బెజుగం సురేష్ , మూషం శంకర్ , స్వర్గం శేఖర్ , రవీందర్ , పోచమల్లు , సదానందం , శ్రీనివాస్ , రాజమౌళి , శ్రీధర్ , నరేష్ , దామోదర్ , భాస్కర్ , తిరుపతి , అశోక్ , శేఖర్ , విజయ్ , సంపత్ , శంకర్ , రవి , వెంకటేష్ , సత్యనారాయణ , రమేష్ , సతీష్ , లక్ష్మణ్ , మల్లేశం , మనోహర్ , కుమార్ , శ్రీకాంత్ పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.



## అసంఘటిత రంగ కార్మికులకు చట్టాలపై అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్**

%జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేశ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బేడ బుడగ జంగాల కాలనీలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాత ఇనుప సామాను రంగంలో పనిచేసే కార్మికులకు, వివిధ ప్రదేశాల్లో కూలి పనులు చేస్తున్న వారికి కార్మిక చట్టాలు వర్తిస్థాయి అని తెలిపారు.ఇలాంటి అసంఘటితరంగాల లో పనిచేసే కార్మికులు, కూలీలు తప్పనిసరిగా స్థానిక కార్మిక అధికారి కార్యాలయంలో లేబర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని కార్మిక కార్డు ఉండడం వల్ల కలిగే



ప్రయోజనాలు, ప్రభుత్వం నుండి లభించే పథకాలకు అర్హులవుతారని తెలిపారు. కార్మిక కార్డు ఉండటం వలన పిల్లల వివాహ సమయంలో, లేదా ప్రసవించినప్పుడు, దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి అంగవైకల్యం సంభవించిన, మరణించిన వివిధ ఆర్థిక సమస్యల పరిస్థితులలో ప్రభుత్వము కల్పించే స్కీముల ద్వారా ఆర్థిక లబ్ధి పొందవచ్చునని తెలిపారు.కార్మిక కార్డు గడువు ముగియకుండా ఉన్నప్పుడే పునరుద్ధరించుకోవాలని ఒకవేళ గడువు ముగిస్తే ఏ విధంగా పునరుద్ధరించుకోవాలో తెలిపారు.అలాగే ఏదైనా చెట్టు పరమైన సమస్య వచ్చినప్పుడు జిల్లాను ఆశీర్వాధికార సంస్థ ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ తో పాటు, లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, కార్మికులు ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై గళ మెత్తిన బిజెపి...

## - ఎమ్మార్వోలకు, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాల సమర్పణ..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ గళమెత్తింది . జిల్లావ్యాప్తంగా వరుసగా గత రెండు రోజులుగా వడ్ల కల్లాల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వానికి అధికారులకు పత్రికా సమావేశాల రైతాంగ సమస్యలను విన్నవించారు. సోమ వారం రోజున జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో బిజెపి మండల అధ్యక్షులు ఎమ్మార్వోలకు, జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించారు. కరీంనగర్లో జిల్లా కలెక్టర్ వినతి పత్రం సమర్పించిన అనంతరం మాజీ శాసనసభ్యురాలు బొడిగె శోభ, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.వడ్ల కొనుగోలు కేంద్రాలలో తూకంలో మోసాలకు పాల్పడ్డారనీ,. దీనిపై సమగ్ర విచారణ



జరపాలన్నారు. వర్షాలకు తడిచిన పంట ఎలాంటి కండిషన్ లో ఉన్న పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేయాలనీ,కొనుగోళ్ల విషయంలో తాలు , తరుగు, తేమ పేరిట రైతాంగాన్ని ఇబ్బంది పెట్టొద్దన్నారు. తడిసిన పంట కొనుగోళ్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలే క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ప్రధానంగా ఎన్నికల మేనిఫెస్టో, ఆరుగ్యారెంటులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా క్వింటాల్ కు రూ .500 బోనస్ చెల్లించాలనీ,ప్రస్తుతం కొనుగోలు చేసిన పంటకు సైతం బోనస్ మొత్తాన్ని రైతుల అకౌంట్లో జమ చేయాలన్నారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ తో పాటు హామీ ప్రకారం, ప్రస్తుత కాలానికి రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు రూ.15000, రైతు కూలీలకు రూ .12000 వెంటనే అందించాలనీ డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టాలనీ, రాబోయే వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని ఈ సీజన్లో పంట పొలాలకు అవసరమైన సాగునీటిని అందించడానికి తగిన చర్యలు చేపట్టాలని , రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యల పరిష్కారం కొరకు చర్యలు చేపట్టాలని బిజెపి జిల్లా పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా అధ్యక్షులు భాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మేకల ప్రభాకర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు , జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, గాజే రమేష్, జానపట్లస్వామి, ఎడమ సత్యనారాయణ, సుధాకర్ పటేల్ , మీడియా కన్వీనర్ కటకం లోకేష్, బండ రమణారెడ్డి, రాగి సత్యనారాయణ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

